నేటి దినపత్రిక
# సూర్య
గురువారం
25 జనవరి
2024
పేజీలు 12
అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్



# సిద్ధం కండి..

- జాతీయ సమైక్యత ఉట్టిపడాలి
- శాఖల సమన్వయంతో గణతంత్ర వేడుకల ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు

వివరాలు 2లో...





- దశ దిశలా కీర్తి నార్జించిన ఎన్టీఆర్
- ఎన్టీఆర్‌పై కేంద్ర ప్రభుత్వానికి ఇంత చిన్నచూపా?
- సినీ జీవితంలో ఎన్నో పాత్రలకు ప్రాణ ప్రతిష్ట చేసిన ఎన్టీఆర్

భారతరత్నకు
# బహుదూరం..!

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో, మేజర్ న్యూస్ :** అన్న నందమూరి తారక రామారావు జీవితం రెండు భాగాలుగా చూడాలి. అందులో ఒకటి ఆయన మూడున్నర దశాబ్దాల సినీ జీవితం. అన్న నందమూరి తారక రామారావు జీవితం రెండు భాగాలుగా చూడాలి. అందులో ఒకటి ఆయన మూడున్నర దశాబ్దాల సినీ జీవితం. అది అద్భుతంగా సాగింది. పౌరాణిక పాత్రలకు సరిసాటిగా ఎన్టీయార్ అనిపించుకున్నారు. రాముడు క్రిష్ణుడు వెంకటేశ్వరుడు అంటే ఎన్టీయార్ అనిపించారు. దేవుడి రూపాలను ఆయనలో జనాలు చూసుకున్నారు. చారిత్రాత్మక పాత్రలతో పాటు జానపదాలకు ఎన్టీయార్ జీవం పోశారు. రాజు అంటే ఇలా ఉండాలి అని అంతా అనుకునేలా ఆయా పాత్రలకు ప్రాణ ప్రతిష్ట చేశారు. శ్రీక్రిష్ణ దేవరాయలు అంటే ఎన్టీయార్ రూపమే గుర్తుకు వస్తుంది. సాంఘీకాలలో సైతం

2

# అవగాహన, అప్రమత్తత అవసరం



- ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత కీలకం ఎన్నికలు
- నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణ దోహదం
- విధులపై పూర్తిస్థాయి అవగాహన అవసరం
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

2లో

సామాజిక సాధికారతకు
# పెద్దపీట

వ్యవసాయ అనుబంధ రంగాల్లో పురోగతి : మంత్రి కాకాని





# ఆక్రమణదారులపై చర్య తీసుకోండి

- అధికారులను ఆదేశించిన ఎస్సీ కమిషన్ ఛైర్మన్
- సమాధులు తవ్వి ఆక్రమించుకుంటున్నారని ఫిర్యాదు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో, మేజర్ న్యూస్ :** షెడ్యూల్ కులాల శ్మశాన వాటిక ఆక్ర మణకు గురైందని అందిన ఫిర్యాదుపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మరుముడి విక్టర్ ప్రసాద్ తెనాలి డివిజన్‌లోని దుగ్గిరాల మండలం చింతలపూడి గ్రామాన్ని బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీ లించారు. పరిశీలన కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, తెనాలి డిఎస్పీ లలిత కుమారి, డీడీ సోషల్ వెల్ఫేర్ మధుసూధన రావు, దుగ్గిరాల తహశీల్దార్ మల్లేశ్వరి, సిఐ వెంకట రావు, ఎండోమెంట్ ఈఓ నరసింహ మూర్తి పాల్గొన్నారు. తహశీల్దార్ మల్లేశ్వరి ఛైర్మన్ మరుముడి విక్టర్ ప్రసాద్ కు వివరిస్తూ 1400 మంది జనాభా కల్గిన చింతలపూడి గ్రామంలో 13 ఎస్సీ కుటుంబాలు నివసిస్తున్నారని,

మిగతా 2లో

(మొదటిపేజీ తరువాయి)



## అవగాహన, అప్రమత్తత అవసరం

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత కీలకమైన ఎన్నికలకు సంబంధించిన విధులపై పూర్తిస్థాయి అవగాహన అవసరమని, ప్రతిదశలోనూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. బుధవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఆర్వో, ఏఆర్వో, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్స్ (ఏఎల్ఎంటీ)లకు శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ఎస్.డిల్లీరావు.. జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, సబ్ కలెక్టర్ అదితిసింగ్ తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ ఔన్నత్యాన్ని ఇనుమడింపజేయడంలో స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణ దోహదం చేస్తుందని.. ఎన్నికల విధులపై అధికారులు స్పష్టమైన అవగాహన పెంపొందించుకోవడం ద్వారా తమ బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తించవచ్చన్నారు. పోలింగ్, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఐటీ వేదికలు, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్‌తో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని.. ఏవైనా సందేహాలు ఉంటే ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్, వివిధ రకాల రిజిస్టర్లు, ఫారాలు, పోలింగ్ స్టేషన్, ఈవీఎం తదితరాలపై సమగ్ర అవగాహన పెంపొందించుకోవాలన్నారు. అప్‌డేటెడ్ హ్యాండ్‌బుక్‌లను ఉపయోగించుకోవాలన్నారు. సరళమైన భాషలో అత్యంత నాణ్యమైన శిక్షణను పీవోలు, ఏపీవోలు తదితరులకు అందించాలని ఏఎల్ఎంటీలకు కలెక్టర్ డిల్లీరావు సూచించారు.

జాయింట్ కలెక్టర్ డా.పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల విధుల నిర్వహణకు నిబద్ధత, అవగాహన తప్పనిసరని పేర్కొన్నారు. వివిధ అంశాలపై అవగాహనకు శిక్షణ కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. శిక్షణ కార్యక్రమంలో జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్ బాలకృష్ణారెడ్డి.. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈవీఎం-బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్‌లకు సంబంధించిన సమాచారాన్ని వీడియోల ద్వారా వివరించారు. కార్యక్రమంలో డీఆర్వో ఎస్వీ నాగేశ్వరరావు, కే ఆర్ సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీవోలు పి.సాయిబాబు, కె.మాధవి, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణదారులపై చర్య తీసుకోండి



కాలువగట్టు ప్రక్కన వున్న పొలాలలోకి వెళ్ళే డొంక రోడ్డును రైతులు తమ పంట దిగుబడులను తరలించడానికి ఉపయోగించుకుంటున్నారని, దాని ప్రక్కనే ఎస్సీలు కొన్నాళ్ళ నుండి శ్మశాన వాటికగా ఉపయోగించుకుంటున్నా రని, శ్మశాన వాటిక వరకు హద్దులు ఏర్పాటు చేసి ఇస్తే ఫెన్సింగ్ వేసుకుంటామని తెలియజేసారని, అయితే రైతులు పొలాలలోకి వెళ్ళేదారిలో శ్మశాన వాటికకు ఫెన్సింగ్ వేస్తే పంట దిగుబడులు తరలించడానికి వీలు కాదనే ఉద్దేశ్యంతో అభ్యతరం వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు. 1946 నుండి గ్రామంలోని ఎస్సీ ల పూర్వీకుల సమాధులు ఇక్కడే వుంటున్నాయని, బుల్డోజర్ తో సమాధులు తవ్వి ఆక్రమించుకుంటున్నారని గ్రామ ఎస్సీలు ఫిర్యాదు చేసారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మరుముడి విక్టర్ ప్రసాద్ సబ్ కలెక్టర్, తహశీల్దార్ లతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి షెడ్యూల్ కులాల వారికి జనాభా ప్రాతిపదికన అర ఎకరం నుండి ఎకరం వరకు శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని ఉత్తర్వులు జారీ చేసారని, వీరికి అర ఎకరం కేటాయించాల్సిందిగా సూచించారు. శ్మశాన వాటికకు చెందిన హద్దు రాళ్ళను తొలగించి ఆక్రమించుకున్నారని, ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇరువర్గాల నుండి ఐదు మంది సభ్యులతో కమిటీ ని ఏర్పాటు చేసి ఇరుపక్షాలతో చర్చించి ఎవరికి నష్టం జరుగకుండా సమస్యను పరిష్కరించాలని తెనాలి సబ్ కలెక్టర్ కు సూచించారు. గతంలో శ్మశాన వాటికలకు కేటాయించిన స్థల వివరాలను రికార్డులలోకి చేర్చకపోవడం వలన ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఇకపై పకడ్భందీగా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జాన్ విఆర్ఓ లు నితీశ్ కుమార్, సురేష్, లక్ష్మీ మంజూ, సర్వేయర్లు గోపాల రావు - దుగ్గిరాల, శ్రీనివాస రావు - తెనాలి, మధు - కొలకలూరు, ఎస్సీ కులస్తులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భారతరత్నకు బహుదూరం..!

(మొదటిపేజీ తరువాయి)



ఎన్టీయార్ చేసినన్ని వైవిధ్య భరితమైన పాత్రలు ఎవరూ చేయలేదు. ప్రతినాయక పాత్రలు అయిన దుర్యోధనుడు, రావణాసురుడు వంటి పాత్రలలో ఆయన ఇమిడిపోయారు. కేవలం నటుడిగా మాత్రమే ఎన్టీయార్ మిగిలిపోలేదు, దర్శకుడిగా విశేష కీర్తిని ఆర్జించారు.! నిర్మాతగా సందేశాత్మక చిత్రాలను తీశారు. వర్తమాన సమస్యలకు తనదైన శైలిలో పరిష్కారాలను ఆయన సినిమాల్లో చూపించారు. స్టూడియో అధినేతగా ఆయన కొనసాగారు. ఎగ్జిబిటర్‌గా ఉంటూ తెలుగు సినీ పరిశ్రమలో మొత్తం కనిపించారు. అన్నింటా ప్రతిభ చూపించారు. ఇది సినీ నేపథ్యం నుంచి చూసినపుడు ఎన్టీయార్ ఘనత. అందుకు గానూ ఆయనకు కేవలం పద్మశ్రీ అవార్డు మాత్రమే దక్కింది. ఇక రాజకీయాల్లో చూసుకుంటే అనితర సాధ్యమైన రికార్డు ఆయన సొంతం. అది గిన్నీస్ రికార్డు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలలలోనే ఎన్టీయార్ అధికారంలోకి వచ్చారు. మూడున్నర దశాబ్దాల కాంగ్రెస్ పార్టీని ఓడించారు. ఈ విధంగా తీసుకుంటే ఎన్టీయార్ 1984లో కేంద్రంలో 35 ఎంపీ సీట్లతో ప్రతిపక్ష పాత్ర పోషించారు. నేషనల్ ఫ్రంట్‌ని స్థాపించి కాంగ్రెసేతర కూటమి కేంద్రంలో అధికారంలోకి వచ్చేలా చూశారు. ముఖ్యమంత్రి ఏడున్నరేళ్ళ పాటు పాలించారు.

నాలుగు సార్లు ప్రమాణం చేశారు. 1994లో అయితే మొత్తం ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ కి 26 సీట్లు మాత్రమే దక్కాయి. టీడీపీకి సొంతంగా 225 వస్తే మిత్రులకు మిగిలిన సీట్లు లభించాయి. అంతలా రాజకీయాల్లో తన ప్రభంజనం చూపించి తెలుగు వారి నిలువెత్తు సంతకం అయ్యారు. పాలనలో కూడా సామాన్యులకు బడుగులకు ఆయన పెద్ద పీట వేసి కూడు గూడు గుడ్డ అన్న మూడు ప్రధాన అవసరాలను తీర్చడానికి సంక్షేమ పథకాలు ఎన్నో పెట్టారు. వెనకబడిన వారికి వెన్నెముకగా నిలిచారు. ! ఎందరికో రాజకీయంగా అవకాశాలు ఇచ్చి వారిని ముందు వరసలోకి తెచ్చారు. మరి ఎంటీయార్ ని రాజకీయ సామాజిక సంస్కరణశీలింగా కూడా చెప్పుకోవచ్చు కదా. ఇలా ఒకే జీవితంలో రెండు విభిన్న రంగాలలో రాణించి ఎవరికీ చెందని రికార్డులను సొంతం చేసుకున్న ఎన్టీఆర్‌కి భారత రత్న బిరుదు ఎందుకు బహు దూరంలో ఉండిపోతోంది అన్నది సామాన్యుడికి కలిగే బాధ ఆవేదన. ఎన్టీయార్ శతజయంతి వేడుకలు గత ఏడాది జరిగాయి. ఆ సందర్భంగా ఆయన బొమ్మతో ఉన్న వెండి నాణేణ్ణి రాష్ట్రపతి ఆవిష్కరించారు. ప్రతీ తెలుగువారూ అది చూసి ఉప్పొంగిపోయారు. అయితే అదే సమయంలో ఆయనకు భారత రత్న కూడా ప్రకటించి ఉంటే ఎంత బాగుండేది అన్నది అందరి మాట.! ఈ ఏడాది గణతంత్ర వేడుకలకు ముందే భారత రత్న గౌరవం బీహార్ కి చెందిన మాజీ సీఎం కర్పూర్ ఠాకూర్ కి దక్కింది. ఆయన రెండు సార్లు ముఖ్యమంత్రిగా చేశారు. బీహారీలు ఆయనను జన నాయక్ అని పిలుస్తారు. ఆయన వెనుకబడిన వర్గాల కోసం ఎంతో తపన తాపత్రయం పడ్డారు. నిజంగా ఆయనకు ఆ గౌరవం దక్కాల్సిందే. ఆయన శత జయంతి వేడుకల సందర్భం ఇది. ఆయనకు అలా గొప్ప గౌరవం దక్కింది. అంతా సంతోషిస్తున్నారు. తెలుగు వారి వెలుగుగా ఉన్న ఎన్టీయార్‌కి కూడా ఆయన శత జయంతి వేడుకల వేళ ఇదే విధంగా భారత రత్న ప్రకటించి ఉంటే బాగుండేది కదా అన్నది అందరి భావన.

ఎన్టీయార్ కి భారత రత్న అన్న నినాదానికి పాతికేళ్ల వయసు పై దాటిపోయింది. తప్పు ఎక్కడ ఉందో ఎవరికీ తెలియదు. ఆయన పేరుతో ఉన్న తెలుగుదేశం ఏపీలో కీలకంగా ఉంది. ఆయన సొంత కుమార్తె ఏపీ బీజేపీ ప్రెసిడెంట్ గా ఉన్నారు. పదేళ్లుగా ఆమె అదే పార్టీలో ఉన్నారు. కేంద్రంలో పదేళ్ళుగా బీజేపీ అధికారంలో ఉంది. మరి ఎన్టీయార్ కి ఎందుకు భారత రత్న దక్కదు అన్నది ఎవరికి వారే ఆలోచించాల్సిన సమయం. ఎన్టీయార్ ఈ లోకంలో లేరు. ఆయనకు భారత రత్న ప్రకటిస్తే తెలుగు జాతి మొత్తం సంతోషిస్తుంది. తలెత్తుకుని తిరుగుతుంది. దక్షిణాది నుంచి ఇంతటి ప్రతిభావంతుడు మళ్లీ పుట్టరు అన్నది చరిత్ర చెప్పే సత్యం. ఇప్పటికైనా మించినది లేదు. ఎన్టీయార్ కి భారత రత్నకు కృషి చేయాలి. అది ఆయనకు దక్కాలి. నూరు శాతం అందుకు ఆయన అర్హుడు అన్నది కూడా అంతా ముక్త కంఠంతో చెబుతున్న మాట....

# సామాజిక సాధికారతకు పెద్దపీట

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** మంగళగిరిలోని ఏపీఐఐసి భవన్‌లోని ఏపీడీడీసీఎఫ్ కార్యాలయంలో బుధవారం రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఏపీడీడీసీఎఫ్ ఎండీ అహ్మద్ బాబు సమక్షంలో ఆంధ్రప్రదేశ్ డెయిరీ డెవలప్మెంట్ కార్పోరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ గా చిల్లకూరు సుధీర్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఏపీడీడీసీఎఫ్ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన చిల్లకూరు సుధీర్ రెడ్డి ని వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్దన్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో సామాజిక సాధికారతకు పెద్దపీట వేస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల వారికి అత్యున్నత పదవులు కట్టబెట్టిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. నాలుగున్నరేళ్లలో వ్యవసాయ అనుబంధ రంగాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారని మంత్రి వెల్లడించారు. ఆర్బీకేల ఏర్పాటు నుంచి అమూల్‌రాక వరకు ఆయన ఆలోచనల నుంచి పుట్టినవేనన్నారు. జగనన్న పాల వెల్లువతో పాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించారన్నారు. అమూల్ రాకతో రాష్ట్రంలో ప్రైవేటు డెయిరీల అడ్డగోలు దోపిడికి అడ్డుకట్ట పడిందన్నారు. ప్రతీ రైతుకు లీటర్‌పై రూ.15 - 20 వరకు అదనంగా లబ్ది పొందారన్నారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు వైఎస్సార్‌సీపీలో తగిన గుర్తింపు ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పష్టం చేసారు. జెండా మోసిన సామాన్య కార్యకర్తలు ఎంతో మంది ఈ నాలుగున్నరేళ్లలో గ్రామ సర్పంచ్ నుంచి పార్లమెంటు సభ్యుని వరకు అత్యున్నత పదవులు అధిరోహించగలిగారంటే అది ఒక్క వైఎస్సార్ సీపీలో మాత్రమే సాధ్యమన్నారు. పార్టీని నమ్ముకుంటే కాస్త ఆలశ్యమైనా పదవులొస్తాయనడానికి మన సుధీర్‌రెడ్డే నిదర్శనమన్నారు. 2009 లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని ఓడించేందుకు చంద్రబాబు నాయకత్వంలో విపక్షాలన్నీ ఏకమై మహా కూటమిగా తలపడితే ఫలితం ఏమైందో ప్రజలందరికీ తెలుసునని చెప్పారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేపట్టిన అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు బ్రహ్మరథం పట్టడంతో విశేష ప్రజాదరణతో రెండోసారి ఆ మహానేత గద్దెనెక్కిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అదే సీన్ 2024 ఎన్నికల్లో రిపీట్ కాబో తుందన్నారు. ఆ మహానేత తనయుడు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఓడించేందుకు మళ్లీ చంద్రబాబు నాయకత్వంలో విపక్షాలన్నీ కూటమి కడుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వెంట రాష్ట్ర ప్రజలు ఉన్నారని, వారే స్టార్ క్యాంపైనర్లుగా ఆయన తరపున ఇంటింట ప్రచారం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సిద్ధం కండి..



**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** జాతీయ సమైక్యత ఉట్టిపడే విధంగా గణతంత్ర వేడుకలను నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేసి ప్రాంగణాన్ని సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్న 75వ గణతంత్ర వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, సంబంధిత శాఖల అధికారులతో పరిశీలించి పలు సూచనలు చేశారు. యఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ సమైక్యత ఉట్టిపడే విధంగా వేడకలకు ఏర్పాట్లు పూర్తి చేసి పరేడ్‌కు సిద్ధంగా ఉంచాలన్నారు. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పతాకావిష్కరణ చేస్తారని, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తులు, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ సలహాదారులు, వివిధ కార్పొరేషన్ ఛైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు, సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు పాల్గొనే గణతంత్ర వేడుకలకు తగిన విధంగా ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రధాన వేదిక, వివిఐపి, విఐపి గ్యాలరీలలో ప్రోటోకాల్ మేరకు సిటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. వేడుకలను వీక్షించేందుకు విచ్చేసే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రాంగణాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు కలెక్టర్ సూచించారు. గణతంత్ర వేడుకలలో పాల్గొనే కంటెంజెట్ విభాగాల ప్రదర్శనలు, రాష్ట్ర ప్రభుత్వ ప్రగతిని చాటేలా వివిధ శాఖల అలంకృత శఖటాలను ముందుగానే సిద్ధం చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన సమాచార శాఖ అధికారులకు సూచించారు. వేడుకల విశేషాలను ఎప్పటికప్పుడు అందించే వాఖ్యాతలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బాక్సును కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. విద్యుత్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా జనరేటర్లను అందుబాటులో ఉంచాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య సిబ్బందితో మెడికల్ క్యాంపును, అంబులెన్సులను సిద్ధంగా ఉంచాలన్నారు. రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న గణతంత్ర వేడుకలను విజయవంతం చేయడంలో అధికారులు ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధతో ఎటువంటి లోటు పాట్లకు తావులేకుండా శాఖల సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు. ఏర్పాట్ల పరిశీలనలో జాయింట్ కలెక్టర్ డా. సంపత్ కుమార్, పోలీస్, రెవెన్యూ, వివిధ శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరికి మంచి చేయాలనే సంకల్పం ప్రభుత్వానిది





**కంచికచర్ల జనవరి 24 మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరికి మంచి చేయాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు అన్నారు గొట్టుముక్కల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం జరిగింది. శాసనసభ్యులు ప్రతిగడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ పాలనకు ప్రజల నుండి అపూర్వ స్పందన వస్తుందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా ఇంటి ముందుకే ప్రభుత్వ పరిపాలన ప్రభుత్వ సేవలు తీసుకువచ్చిన ఘనత వైయస్ జగన్‌కే దక్కిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా జగనన్న అమలు జరుగుతుందన్నారు సంక్షేమ పథకాలతో వివక్ష, లంచాలు లేకుండా అందిస్తున్న పాలన తీరుపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు జగన్ తండ్రికి మించిన తనయుడు అని కొనియాడారు. మంచి చేసిన ప్రతి ఒక్కరిని ప్రజలు ఆశీర్వదిస్తారని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు ఆ నమ్మకంతోనే జగనన్న పాలనలో మీకు మంచి జరిగితేనే మద్దతు ఇవ్వండిఅని ధైర్యంగా అడుగుతున్నామని చెప్పారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఏ పార్టీ మద్దతు అవసరం లేదని ప్రజల మద్దతుతోనే మరోసారి విజయఢంకా మోగిస్తామని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఎన్టీఆర్ స్టేడియంలో ప్రారంభమైన

## ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు



**గుడివాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర గుడివాడ నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలు ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లు అందజేస్తూ ఆర్డీవో పద్మావతి, మున్సిపల్ కమిషనర్ మురళి కృష్ణ, వైసీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీను క్రీడా పోటీలకు ప్రారంభించి, క్రికెట్ ఆడుతూ క్రీడాకారులను ఉత్సాహపరిచారు. నియోజకవర్గ పరిధిలోని నందివాడ, గుడ్లవ ల్లేరు, గుడివాడ అర్బన్, రూరల్ పరిధిలో సంయుక్త జట్లు పోటీల్లో పాల్గొం టాయని కమిషనర్ మురళీకృష్ణ తెలియజేశారు. ఈనెల 27వ తేదీ వరకు పోటీలు జరుగుతాయని ఆయన చెప్పారు. ఈ పోటీల్లో యువకులతో సమానంగా యువతులు కూడా ఉత్సాహంగా పాల్గొనడం సంతోషకరమని ఆర్డిఓ పద్మా వతి తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో ప్రతిభ క్రీడాకారులను జిల్లా జట్లకు ఎంపిక చేస్తామని, అక్కడ కూడా సత్తా చాటితే రాష్ట్ర జట్లకు ఎంపిక అవుతారని పోటీల్లో యువత క్రిడాస్ఫూర్తితో పాల్గొనాలని ఆర్డిఓ సూచించారు. మట్టిలో మాణిక్యాలను గుర్తించాలనే లక్ష్యంతో సీఎం జగన్ ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ఎంతో విజయవంతమైన వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను అన్నారు. ఎందరో క్రీడాకారులు ఈ కార్యక్రమం ద్వారా వెలుగులోకి వచ్చి తమ ప్రతిభను చూపించే అవకాశం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ బాజీ, విద్యాశాఖ, క్రీడా శాఖ అధికారులు, పలు ప్రభుత్వ పాఠశాలల వ్యాయామోపాధ్యాయులు, నియోజకవర్గ పరిధిలోని పోటీలకు ఎంపికైన యువత, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## చల్లపల్లిలో బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారంటీ



**చల్లపల్లి- మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చల్లపల్లి నారాయణరావు నగర్ కాలనీలో బుధవారం బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్య క్రమం జరిగింది. టీడీపీ నేతలు 68వ బూత్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు గతంలో ప్రకటించిన ఆరు హామీల గురించి తెలియచేశారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం టీడీపీ.. జనసేన కలయికను ఆశీర్వదించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, క్లస్టర్ ఇన్చార్జి మోర్ల శివ, పట్టణ అధ్యక్షుడు షేక్ నబీఘోరి, యూనిట్ ఇన్చార్జి పఠాన్ జిలానీ, బూత్ ఇన్చార్జి అనగాని రామకృష్ణ, ఎంపీటీసీ పైడిపాముల స్వప్న, మాజీ వైస్ ఎంపీపీ బోలెం నాగమణి, బావిశెట్టి కనకదుర్గ, అనగాని నాగేశ్వరరావు, జాబీర్, మేడికొండ రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల ఫిల్లింగ్ స్టేషన్‌లో డీజిల్ పై సబ్సిడీ

**నందిగామ, జనవరి 24, మేజర్ న్యూస్:** పట్టణ మధిర రోడ్డు తిరుమల ఫిల్లింగ్ స్టేషన్‌లో వ్యవసాయ దారులు వారే ట్రాక్టర్, లారీ, జెసిపి, ప్రోక్లైన్స్ వంటి వాహనాలకు, ఆటోలకు కార్లకు తగిన ప్రోత్సాహకాలు ఇస్తున్నావని యాజమాన్యం అనుమోలు శరణ్య తెలిపారు. బుధవారం నాడు పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ స్కూలు కాలేజీ బస్సులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తున్నామని అన్నారు. స్వచ్ఛమైన పెట్రోలు డీజిల్, ఖచ్చితమైన కొలతలు ఇస్తూ, ఎయిర్ ఫిల్లింగ్ మిషన్ ఉచిత సర్వీసు ఇస్తున్నట్లు తెలిపారు.

## రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే బాబు రావాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రాష్ట్ర భవిష్యత్తు బాగుం డాలంటే తెలుగుదేశం, జనసేన పార్టీ ఆధ్వర్యంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పా టు అవ్వాలని జిల్లా తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ అన్నారు. బాబు షురిటీ భవిష్యత్తు గ్యారింటీ కార్యక్రమంలో భాగంగా అవనిగడ్డలో ఇంటింటికి సూపర్ సిక్స్ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి గడిచిన 58 నెలల్లో వ్యవస్థను విధ్వాసం చేయడం తప్ప సాధించినది ఏమీ లేదని, ప్రజాస్వామ్యం గొంతు నొక్కుతున్న జగన్‌రెడ్డిని బటన్ నొక్కి తరిమేద్దాం అన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వస్తే, మహాశక్తితో ఇచ్చే ఆడబిడ్డ నిధి, చదువులకు అందించే ప్రోత్సాహకాలు, ఉచిత సిలెండర్లు, ఉచిత ఆర్.టి.సి ప్రయాణం, బిసి రక్షణ చట్టం, అన్నదాత, పూర్ టూర్ రీచ్ పథకాల ద్వారా జరిగే ఉపయోగాలను వివరించారు. జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కుడు పేరుతో పేదలను దగా చేశారని, చంద్రబాబు సంపద సృష్టించి సంపన్నులుగా మార్చేందుకు ప్రణాళికలు రచించారని సత్తా కలిగిన నాయకుడు చంద్రబాబే అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టి బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, మాచవరపు ఆదినారాయణ, ఘంటశాల రాజమోహన్‌రావు, మండలి రాంమోహన్‌రావు, బట్టు నరసింహారావు, అడపా శ్రీను, లుక్కా శ్రీను, తుమాటి ప్రసాద్, గరికిపాటి హరితో పాటు తెలుగుదేశం, జనసేన పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఠాగూర్‌ను భారతరత్నతో గౌరవించడం పట్ల హర్షం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జన నాయకుడు కర్పూరి ఠాగూర్ ను భారత రత్నతో గౌరవించడం పట్ల బీ.సీ నాయకులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. బుధవారం జన నాయకుడు కర్పూరి ఠాగూర్ కి స్థానిక ఈడేపల్లి బీ.సీ సంక్షేమ సంఘం కార్యాలయంలో బి.సి నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బి. సి.జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, జన నాయకుడు కర్పూరి ఠాగూర్ శత జయంతిన భారత దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో ఆయనను గౌరవించడం పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఠాగూర్ సామాజిక న్యాయం కోసం పోరాడరని గుర్తు చేశారు. అనంతరం కర్పూరి ఠాగూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి బి.సీ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాయపూడి ప్రసాద్, జన్ను గోవిందు, జోగి శివ, రాధాకృష్ణ, మురాల వెంకటేశ్వరరావు, యర్ర రాము, చేబోయిన కోటేశ్వరరావు, ముత్యాల నాగబాబు, సీతారాముడు, సుధాకర్, ఎం. పవన్, తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.

## ఫిజిక్స్ వల్లాతో శామ్‌సంగ్ భాగస్వామ్యం




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్, నూతనంగా 'శామ్‌సంగ్ ఎడ్యుకేషన్ హబ్' ను ప్రారంభించింది. ఇది ఫిజిక్స్ వల్లా సహకారంతో టీవీ కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ఎడ్యుకేషన్ యాప్. ఈ యాప్ 32 అంగుళాల నుండి 98 అంగుళాల స్క్రీన్ పరిమాణంలో ఉన్న అన్ని శామ్‌సంగ్ టీవీల్లో అలాగే శామ్‌సంగ్ స్మార్ట్ మానిటర్లలో అందుబాటులో ఉంటుంది. ఎడ్యుకేషన్ హబ్ యాప్ శామ్‌సంగ్ టీవీలు, స్మార్ట్ మానిటర్‌లలో 2023 మోడల్‌ల నుండి 2020 మోడల్‌ల వరకు క్రమంగా విడుదల చేయబడుతుంది. ఇది అన్ని 2024 శామ్‌సంగ్ టీవీలు, స్మార్ట్ మానిటర్‌లలో ప్రదర్శించబడుతుంది.

## మార్చి 7-9 తేదీల్లో కారుగేటేడ్ ప్యాకేజింగ్ ఎక్స్‌పో



**విజయవాడ మేజర్ న్యూస్ :** కారుగేటేడ్ (ముడతలు పెట్టిన) ప్యాకేజింగ్ మెషినరీ పరిశ్రమకు అంకితం చేయబడిన ప్రదర్శన కార్రు ప్యాక్ ప్రింట్ ఇండియా ఎక్స్‌పో 2024ను న్యూఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ ఎక్స్‌పో సెంటర్‌లో మార్చి 7 నుండి మార్చి 9 వరకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని ఇండియన్ పేపర్ కారుగేటేడ్, ప్యాకేజింగ్ మెషినరీ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్, ఫ్యూచరెక్స్ గ్రూప్ సంయుక్తంగా నిర్వహించనుంది. భారతదేశపు అగ్రగామి కారుగేటేడ్ ప్యాకేజింగ్ మెషినరీ అసోసియేషన్ ద్వారా నిర్వహించబడుతున్న ఏకైక ప్రదర్శనగా ఇది నిలుస్తుంది.

## జగన్ పరిపాలనకు ముగింపు పలకాల్సిన సమయం వచ్చింది



**నందిగామ, జనవరి 24, మేజర్ న్యూస్:** పట్టణంలోని బుధవారం నందిగామ పట్టణం 13వ వార్డులో శ్రీ సాయి దుర్గ రెసిడెన్సి అపార్ట్మెంట్‌లో పట్టణ తెదేపా కౌన్సిలర్లు, స్థానిక తెదేపా నేతలతో కలసి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు అవినీతిని ఎండగట్టాలి. చంద్రబాబునాయుడు పై రాష్ట్ర ప్రజలు సంపూర్ణ విశ్వాసంతో ఉన్నారు. కనీసం గుంతలు పూడ్చలేనివాడు ప్రభుత్వాన్ని నడుపుతున్నాడు. యువత నిరుద్యోగులై రాష్ట్రాన్ని విడిచి వెళ్లిపోతున్నారు. మళ్లీ రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే తప్ప మార్గం లేదని ప్రజలు గ్రహిస్తున్నారు. మరో రెండు నెలల్లో ప్రజల ఆశలు ఫలించబోతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో తెలిసిన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## క్యాట్ ఫైనల్ లెవల్‌లో శ్రీ చైతన్య ప్రతిభ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దేశ వ్యాప్తంగా 6 నుండి 10 వ తరగతి విద్యార్థులకు నిర్వహించి నాలెడ్జ్ అసైన్మెంట్ టెస్ట్‌లో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు. బుధవారం స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో చైతన్య విద్యా సంస్థల ఇ.జి.ఎం మురళీకృష్ణ, ఆర్.ఐ రాజేష్ బాబు, కోఆర్డినేటర్ అశోక్‌లు ఈ టెస్ట్ ఫైనల్‌లో గోల్డ్ మెడల్ మెరిట్ సర్టిఫికేట్, నగదు బహుమతి పొందిన ఐదుగురు విద్యార్థులను అభినందించి మాట్లాడారు. వీరితో పాటు గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికేట్లు 34 మంది విద్యార్థులు అందుకున్నారని, మెరిట్ సర్టిఫికేట్లకు మరో 49 మంది విద్యార్థులు అర్హత సాధించారన్నారు. విద్యార్థిని విద్యార్థులను ప్రిన్సిపాల్ ఆదాల రమేష్ బాబు ప్రత్యేకంగా అభినందించి ఇటువంటి విజయాలను ఎన్నో సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ సుధాకర్, సి బ్యాచ్ ఇన్‌చార్జ్ శివాజి, ఎ.ఒ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శత్రువుని సైతం ప్రేమించే గుణమే దైవ లక్షణం



**కృత్తివెన్ను, జనవరి 24, మేజర్ న్యూస్ :** ఇమ్మానుయేల్స్ చర్చ్ మిని స్ట్రీస్ ఆధ్వర్యంలో పాస్టర్ బి.వి డేని యల్ రాజు అధ్యక్షత కృత్తివెన్ను పల్లె పాలెం జరుగుతున్న క్రీస్తు శుభ సం దేశ దీవెన పండుగలు బుధవారంకు మూడోవ రోజుకు చేరుకున్నాయి. మంగళవారం రాత్రి రాజమండ్రి పట్టణానికి చెందిన ప్రముఖ దైవ వర్తమా నికురాలు బ్లేస్సివెస్లీ మాట్లాడుతూ దేవుని యందు నమ్మకం కలిగి జీవిస్తే మన అవసరతలు, అక్కరలు దేవుడు తీరుస్తాడన్నారు. చిన్నతనం నుంచి మ న పిల్లలకు లోకంలో ఎలా జీవించాలో నేర్పితే లోకంలో జరిగే అఘాయిత్యా లకు బాధితులు కాకుండా ఉంటారన్నారు. ప్రతి ఒక్కరూ దేవుని ప్రేమ కలిగి



జీవింస్తే మన శత్రువులను సైతం ప్రేమించగలుగుతామని వాక్య సందేశాన్ని అందించారు. సువార్త గాయకురాలు మైల రత్నకుమారి, కాకినాడకు చెం దిన ప్రముఖ గాయకులు సిద్దు సుముదురు గీతాలను ఆలపించారు. వేల సంఖ్యలో విశ్వాసులూ హాజరుకగా, ప్రేమ విందు నిర్వహించారు.

## పరిటాల రవి తంగిరాల సౌమ్య నివాళులు



**నందిగామ, జనవరి 24, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కాకాని న గర్‌లో బుధవారం పరి టాల రవీంద్ర వర్ధంతి సందర్భంగా పట్టణ టీడీపీ కౌన్సిలర్లు, టీడీపీ నేతల బృందంతో కలిసి మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య వారి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సౌ మ్య మాట్లాడుతూ ఫ్యాక్షనిజం పడగలో సామాన్యుల బతుకులు ఛిద్రమైపో తున్న వేళ పేదల పక్షాన నిలిచి పీడిత ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను ప్రసాదించిన వ్యక్తి పరిటాల రవీంద్ర అన్నారు. తెలుగుదేశం నేతగా రాయ లసీమ పునర్నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన పరిటాల రవి వర్ధంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారి హుండీ ఆదాయం రూ. 9.29లక్షలు



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ పట్టణంలో వేం చేసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం హుండీ ఆదాయం రూ. 9.29లక్షలు వచ్చినట్టు ఆలయ అధికారులు తెలి పారు. గత ఏడాది జూలై 6 నుంచి ఈనెల 24వరకు భక్తులు సమర్పించిన కానుకలను తనిఖీ అధి కారి సుధాకర్ సమక్షములో లెక్కించగా తొమ్మిది లక్షల ఇరవై తొమ్మిది వేల 158 రూపాయలు ఆదాయం వచ్చినట్టు చెప్పారు. హుండీ ఆదాయం లెక్కిం పు మాజీ ధర్మకర్తలు, అర్చక స్వామి, భక్తులు, గోష్టి సభ్యులు, సేవాకర్తల సమక్షములో జరిగినట్టు చెప్పారు.

## స్వామి వారి ఆదాయం లక్ష మూడువేల రూపాయలు




**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** వెంకటే శ్వరస్వామి వారి హుండీ ఆదా యం లక్ష మూ డు వేల ఐదు వందల డెబై ఒ క్కరూపాయి వ చ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణా ధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని పులిగడ్డలో వేంచేసి ఉన్న అలివేలు మంగా సమేత వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలోని హుండీలను మచిలీపట్నం దేవాలయాల తనిఖీ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో లెక్కించగా 2 సంవత్సరాలకు గానూ లక్ష మూడు వేల ఐదు వందల డెబై ఒక్క రూపాయి వచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

# మచిలీపట్నం నగరానికి అవినాభావ సంబంధం ఉంది



### మా తండ్రి జ్ఞాపకార్థం ఈ పార్కును నిర్మించడం ఎంతో సంతోషం

### రాష్ట్ర పురపాలన పట్టణ అభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** నగరంలో నూతనంగా రూపుదిద్దుకున్న యర్రా నాగేశ్వరరావు మున్సిపల్ కార్పొరేషన్ పార్కును రాష్ట్ర పురపాలన పట్టణ అభి వృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, ప్రారంభోత్సవం చేశారు. బు ధవారం ఆమె జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, మాజీ మంత్రి, స్థానిక శాస నసభ్యులు పేర్ని నాని, మచిలీపట్నం నియోజకవర్గ పార్టీ ఇంచార్జి యువ నాయకులు పేర్ని కృష్ణమూర్తి (కిట్టుబాబు), దివంగత యర్రా నాగేశ్వరరావు తనయుడు యర్రా సుబ్బారావులతో కలిసి 46వ డివిజన్, పంచాయితీ రాజ్ ఎంప్లాయిస్ కాలనీలో ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరే షన్, అమృత్, మున్సిపల్ కార్పొరేషన్ నిధులు రూ.2.18 కోట్లతో సకల వస తులతో రూపుదిద్దుకున్న యర్రా నాగేశ్వరరావు మున్సిపల్ కార్పొరేషన్ పార్కు ను ప్రారంభించారు. పార్కు ఆవరణలో ఏర్పాటు చేసిన దివంగత యర్రా నాగేశ్వరరావు విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆమె ఆవరణలో మొక్కను నాటారు. సువిశాలమైన స్థలంలో నిర్మించిన పార్కులో వాకింగ్ ట్రాక్, చిన్న పిల్లలు ఆడుకునేందుకు ఏర్పాట్లు, క్రికెట్ నెట్ ప్రాక్టీస్, సేద తీరేందుకు కుర్చీ బల్లలు, వివిధ రకాల మొక్కల ఏర్పాటు వంటి సకల సౌకర్యాలతో ఆహ్లాదక రంగా పార్కును తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా కుటుంబానికి మచిలీపట్నం నగరానికి అవినాభావ సంబంధం ఉందని, నాన్న విద్యాభ్యాసం మచిలీపట్నంలోని హిందూ ఉన్నత పాఠశాల, హిందూ కళాశాల లో సాగిందని తెలిపారు. ఇండియన్ రైల్వేలో ఐఆర్ఎస్‌ఈగా రిటైర్ అయ్యా రని, కుటుంబంలో ఆయన ఎప్పుడూ కూడా మచిలీపట్నం గురించే మాట్లాడేవారని నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఎకరంన్నర స్థలంలో మా తండ్రి జ్ఞాపకార్థం ఈ పార్కును నిర్మించడం ఎంతో సంతోషంగా ఉంద న్నారు. స్థానిక శాసనసభ్యులు పేర్ని నాని ప్రోత్సాహంతో ఇది సాధ్యమైందని తెలుపుతూ, ఈ పార్కు నిర్వహణకు అయ్యే ఖర్చును తామే భరించనున్నట్లుగా తెలిపారు. స్థానిక ప్రజలందరూ ఈ పార్కును సక్రమంగా సద్వినియోగం చేసు కోవాలని కోరారు. తొలుత నగరానికి విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ పి.రాజా బాబు, స్థానిక శాసన సభ్యులు పేర్ని నాని, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, యువ నాయకులు పేర్ని కిట్టుబాబు తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘ నంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఎండీ బి.రాజశేఖరరెడ్డి, నగర మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతి నాగ కుసుమ రాణి, ముడా చైర్మన్ బొర్రా కనకదుర్గ నాగలక్ష్మీ భవాని, ముడా వీసీ కె.రాజ్యలక్ష్మి, మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ జి.చంద్రయ్య, బందరు ఆర్డీఓ ఎం.వాణీ, తహసిల్దార్ శ్రీవిద్య, మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సిలార్ దాదా, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు

### 250యానాది కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ



**అవనిగడ్డ మేజర్ న్యూస్:** జ నసేన అధినేత పవన్ కళ్యా ణ్ స్ఫూర్తితో నియోజకవర్గం లో పలు సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు అక్షయ దెవల పర్స్ అధినేత, జనసేన పార్టీ నాయకులు మాదివాడ వెంక టకృష్ణ( క్రిస్టియన్) తెలిపా రు. బుధవారం అవనిగడ్డ నియోజకవర్గం కోడూరు మండలంలో 250 మం ది యానాది కుటుంబాలకు మాదివాడ వెంకటకృష్ణ ఆర్థిక సహాయంతో రూ30వేల విలువైన దుప్పట్లు పంపిణీ చేశారు. యానాది మహానాడు జిల్లా అధ్యక్షుడు మంగళగిరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాదివాడ వెంకట కృష్ణ( క్రిస్టియన్) మాట్లాడుతూ కోడూరు మండల జనసేన నాయకుల సూచనల మేరకు నియోజకవర్గ వ్యా ప్తంగా యానాది కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టా మన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన సినిమాల ద్వారా సంపాదిం చిన డబ్బును రాష్ట్రవ్యాప్తంగా మూడు వేల మంది కౌలు రైతు కుటుంబాలకు 30 కోట్ల రూపాయలను రై తులకు అందించారని, ఆయన యొక్క స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని చేపట్టిన ట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు మర్రే



గంగయ్య మాట్లాడుతూ మాదివాడ వెంకటకృష్ణ పార్టీ లోకి రావడంతో కృష్ణా జిల్లా వ్యాప్తంగా యువతలో ఉత్సాహం ఉరకలు వేస్తుంది న్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా మాదివాడ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కొండవీటి సునీత, పిట్లంక గ్రామ సర్పంచ్ కనకాల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు లంకె భాస్కరరావు, మాజీ ఎంపీపీ పెద్ది భాస్కరరావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు బడే వీరబాబు, మాజీ జిల్లా కార్యదర్శి పరిశె నాగమల్లేశ్వరరావు, మాజీ డిసి వైస్ చైర్మన్ కాగిత రామారావు, మాజీ పంచాయతీ మెంబర్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు, జనసేన నేతలు బడే రాజశేఖర్, పూషడుపు భాను, కంచర్లపల్లి వెంకటరమణ, గళ్ళ శేషాద్రి గళ్ళ పాండురంగారావు, కొప్పుల నరసింహ, చెక్క నాగేంద్రరావు, తో పాటు పెద్ద సంఖ్యలో జనసేన, టిడిపి నేతలు పాల్గొన్నారు.

# కచ్చితంగా అన్ని పథకాలు చంద్రన్న అమలు చేస్తారు

### గన్నవరం టీడీపీ ఇంచార్జీ యార్లగడ్డ వెంకట్రావు..!

**గన్నవరం (ఉంగుటూరు), జనవరి 24, మేజర్ న్యూస్ :** ఉంగుటూరు మండ లం, పొట్టిపాడు, నారయ్య అప్పారావు పేట, ఆ గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ ప్రకటించిన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే భాగంగా టీడీపీ నాయకులు విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహిం చారు. అనంతరం యార్లగడ్డ వెంకట్రావు ప్రతి ఇంటింటికి తిరుగుతూ మనం చంద్రబాబు నాయుడు ని మరల ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవశ్యకతను, అదే విధంగా సూపర్ సిక్స్ పథకాల ద్వారా వారికి అందే ప్రయోజనాలను తెలియజేశారు. తెలుగుదేశం అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలను చంద్రబాబు కచ్చితంగా అమలు చేస్తారని ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తు న్నారు. అనంతరం గ్రామాల్లో ఎక్కడ చూసిన చంద్రబాబు చేసిన అభివృద్ధి కనబడుతుంది. జగన్ పాలనలో 4 ఏళ్లలో అభివృద్ధి శూన్యం. కాబట్టి మన మంతా సైకిల్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో తెలుగుదేశాన్ని గెలిపిం చుకోవాల్సిన అవసరం మనకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అరుమళ్ళ వెంకట కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆళ్ళ హనుక్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ముల్పూరి సాయి కళ్యాణి, నియోజ కవర్గ మహిళా అధ్యక్షురాలు మేడిపల్లి రమా దేవి, మండల తెలుగు మహిళా



అధ్యక్షురాలు మండవ రమ్య, రాష్ట్ర నాయకులు కొండేటి వెంకటేశ్వరావు, ని యోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పరుచూరి నరేష్, పొట్టిపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు ఇసరి రవి, ప్రధాన కార్యదర్శి కర్నాటి మణికంఠ, ఆత్కూరు గ్రామ పార్టీ అధ్యక్షులు అట్లూరి రామ్ కిరణ్, నారయ్య అప్పారావు పేట గ్రామ పార్టీ అధ్యక్షులు యార్లగడ్డ విద్యా సాగర్, గన్నవరం నియజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు తాటిపాముల నాగయ్య, మైనారిటీ సెల్ పకీర్, గుండప నేని నాని, అట్లూరి జోషీ మధు, కోనేరు రాము, తదితరులు పాల్గొన్నారు.

# చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్ - క్రాఫ్ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం ర్యాలీ



గుంటూరు మేజర్ న్యూస్: పెదకాకాని మండలం, కొప్పురావూరు, ఉప్పలపాడు, తంగెళ్లముడి మరియు అనుమర్లపుడి గ్రామాలలో చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్ – క్రాఫ్ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం ర్యాలీ మరియు బాలికలను రక్షించుకుందాం – వారి హక్కులు కాపాడుదాం పోస్టర్ ప్రారంభోత్సవం చేసి అంటించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. సమావేశంలో ఉప్పలపాడు గ్రామ సర్పంచ్ .శ్రీనివాసరావు మాటాల్డుతూ బాలికలందరూ బడిలో ఉండేలా చూడాలని, నేటి సమాజంలో బాలికలపై జరుగుతున్న వివక్ష, వేధింపులు అరికట్టాలని, బాలికల రక్షణ, వారి హక్కుల కోసం అందరం పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పెదకాకాని మం డలం ఐసీడీఎస్ సూపర్వైజర్ B. అలివేలు మంగ మాట్లాడుతూ ప్రతి బాలిక విజ్ఞానం మరియు విద్యతో సాధికారత సాధిం చాలని, సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న అసమానతలను తొలగించాలని, బాలిక విద్య, ఆరోగ్యం మరియు పోషకాహారం యొక్క ప్రాముఖ్యతపై పాఠశాలలో కొన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, బాలికలపై నేరాలు జరిగినప్పుడు, వారి రక్షణ కోసం రక్షణ యంత్రాంగాలకు డయల్ 100 పోలీస్ వారికి, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, మరియు 181 ఉమెన్ హెల్ప్ లైన్ కి ఫిర్యాదు చేయాలని కోరారు. సమావేశంలో గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి %ఖ%. సరితా మాట్లాడుతూ బాలికలు ఆనందంగా వారి హక్కులు పొందే విధంగా చేయాలని, నేటి సమాజంలో బాలికలపై వివక్ష, వేధింపులు మరియు బాల్య వివాహాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టవలసిన బాధ్యత అందరిపై ఉందని, అందరికీ మంచి స్పర్శ, చెడు స్పర్శ గురించి అవగాహన ఉండాలని తెలియజేశారు. ఈ సమావేశంలో స్కూల్ టీచర్ ఉమామహేశ్వరరావు, ఉప్పలపాడు VRO ముఖర్జీ, క్రాఫ్ కోఆర్డినేటర్ G. వెంకట్, గ్రామ సచివాలయం సిబ్బంది శ్రీకాంత్, సాగర్, రబ్బాని, మహిళా సంరక్షణ కార్యదర్శులు జోషి, జఘన్య, పేరెంట్స్ కమిటీ చైర్మన్స్ మరియదాసు, వెంకటేశ్వర్లు, అంగన్వాడీ కార్యకర్తలు కోటేశ్వరమ్మ, శ్రీలక్ష్మి, గ్రామ పెద్దలు, మహిళా డ్వాక్రా నెంబర్స్, గ్రామ వాలంటీర్స్ మరియు బాలికలు పాల్గొన్నారు.

# కట్నం కోసం వేధిస్తున్న వారిపై కేసు

గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: పాత గుంటూరు పోలీసులు అధిక కట్నం కోసం చింతియా అనే మహిళను వేధింపులకు గురిచేస్తున్న భర్తతో పాటు మరొక నలుగురిపై బుధవారం కేసు నమోదు చేశారు. ఆనంద్ పేట కు చెందిన చింతియాకు పేరేచర్ల కు చెందిన మహమ్మద్ రఫీ తో మూడేళ్ల క్రితం వివాహం అయింది. అనంతరం ఆమె ఆడపిల్లకు జన్మనిచ్చింది. కొంత కాలంగా భర్తతోపాటు అత్తా, మామ, మరుదులు అధిక కట్నం తేవాలని, ఆడపిల్ల పుట్టిందని వేధిస్తున్నారు. సిఐ రమేష్ బాబు ఆదేశాల మేరకు ఎస్ఐ వెంకటేశ్వర్రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



మంగళగిరి మేజర్ న్యూస్: పేదలందరూ కోటీశ్వరులుగా చేయడమే ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ ఏకైక లక్ష్యంతో పనిచేస్తుందని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరావు అన్నారు. బుధవారం తాడికొండ మండలంలోని నిడుముక్కల గ్రామం నుండి భారీ ర్యాలీతో ప్రారంభమైన ఏ ఆర్ ఎస్ పార్టీ మంగళగిరి నగరంలోని చిల్లపల్లి నాగేశ్వరావు కళ్యాణ మండపానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఇక్కడ జరిగిన సభను ఉద్దేశించి కోటేశ్వరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పేద బడుగు బలహీన వర్గాలు అందరికీ సంక్షేమ పథకాలు అందజేసి వారందరిని ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు మా పార్టీ నిరంతరం పనిచేస్తుందన్నారు. పార్టీ పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసే పార్టీ అని తమ పార్టీ గెలిస్తే ఎస్సీ, ఎస్టీ , బీసీ , మైనార్టీలకు దఫాల వారిగా ముఖ్యమంత్రి పదవి అవకాశం కల్పిస్తుంది. పార్టీ పేదల పార్టీ అని పేదల కోసమే ఆవిర్భవించింది అన్నారు. అర్హులైన యువతకు 5 సంవత్సరాలలో కోటి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. జర్నలిస్టులుగా పనిచేస్తున్న వారందరికీ గౌరవేతనంగా పదివేల రూపాయలు ఇస్తామని జెఎస్ఆర్ వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజవర్గంలో పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించామని జంజనం వెల్లడించారు. జర్నలిస్టులుగ పని చేసే వారందరికీ గౌరవేతనం పదివేల రూపాయలు ఇస్తామని కోటేశ్వరావు ప్రకటించారు. నూతనంగా మా ఏ ఆర్ ఎస్ పార్టీలో చేరేందుకు వచ్చిన యువకులను ఆహ్వానించి వారందరికీ పార్టీ జెండాలను వేసి జంజనం కోటేశ్వరరావు స్వాగతించారు. ఈ ర్యాలీలో యువకులు, మహిళలు వందలాదిమంది స్వచ్ఛందంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఎస్ పార్టీ నాయకులు భాషా, ఎస్ కె గౌస్ , గోపి, తదితరులు పాల్గొన్నారు.

# ముందు జాగ్రత్తలతో చీడపీడల నివారణ చేయవచ్చు.. కృషి విజ్ఞాన కేంద్రం



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు మండలంలో పలు గ్రామాలలో మొక్కజొన్న జొన్న మినుము పెసర పంటలలో ఉన్న చీడపీడలు ,తెగుళ్ల ను జిల్లా వనరుల కేంద్రం , కృషి విజ్ఞాన కేంద్రం నుండి వచ్చిన సైంటిస్టులు మరియు వ్యవసాయ శాఖ అధికారుల బృందం బుధవారం పరిశీలించారు. మొక్కజొన్న మరియు జొన్న పంటలలో గులాబీ రంగు కాండం తులసి పురుగు యొక్క ఉనికిని గమనించడంజరిగిందని, పంట 20 నుంచి 30 రోజు లు ఉన్న శాఖీయ దశ. ఈ దశలో కాండం తొలిచుపురుగు ఇమామెట్టిన్ బెంజోయేట్ 5% ఎస్ జి ( ప్రోక్లిన్ )ను ఎకరానికి 80 గ్రాములు లేదా క్లోరిన్ట్ర నిలిప్రోలు 60 ఎం. ఎల్( కోరాజన్ ) చొప్పున 120 లీటర్ల నీళ్లలో కలిపి పిచికారి చేయ డం ద్వారా నివారించవచ్చునన్నారు .పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే కార్బోఫిరాన్ 3జి గుళికలు ఎకరానికి మూడు కిలోలు చొప్పున నువ్వు సుడులలో వేయవలెను. పైన తెలిపిన మందులు పైరు 10 12 రోజుల నుండి పిచికారి చేస్తే గులాబీ రంగు కాండం తోలుచు పురుగు ఉధృతి తక్కువగా ఉంది. మొక్కజొన్నలో 20 రోజుల పంటకు 115 ఎమ్ఎల్ టెంబో ట్రయాన్ 34.4% ఎస్సీ అనే కలుపు మందును ఒక ఎకరానికి 120 లీటర్ల నీళ్లలో కలిపి పిచికారి చేయవలెనని వారు తెలిపారు. అపరాలైన మినుము పెసర పంటలలో మంచి పూత కాయ రావడం కోసం ఫార్ములేషన్ నెంబర్ 4 250 గ్రాములు మరియు పొటాషియం నైట్రేట్ ఒక కేజీ ఒక ఎకరానికి 150 లీటర్ల నీళ్లలో కలిపి పిచికారి చేయవలెనని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లావనాల కేంద్రం పీడీ పి. రామాంజనేయులు, కృషి విజ్ఞాన కేంద్రం కీటక శాస్త్రవేత్త సిహెచ్ అనిల్ కుమార్, స్థానిక ఏ డి ఏ వి. రామకోటేశ్వరి, డిఆర్సి ఏవో రాజవంసి, స్థానిక ఏవో వెంకటరామయ్య రైతు భరోసా కేంద్రం సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలి




గుంటూరు, మేజర్ న్యూస్ : పెండింగ్ లో ఉన్న డి ఎ బకాయిలను వెంటనే విడుదల చేయాలనీ. ఏపీజీఈఏ గుంటూరు జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి. సుమిత్రా దేవి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుం టూరు జిల్లా కార్యాలయంలో బుధవారం గుంటూ రు జిల్లా మహిళా కార్యవర్గ విభాగం సమావేశం జరిగింది ఈ సమా వేశంలో జిల్లా ప్రధాన కార్య దర్శి సుమిత్రా దేవి మాట్లాడుతూ ఉద్యోగు లకు పెండింగ్లో ఉన్న మూడు డి ఎ బకాయిలను వెంటనే చెల్లించా లని కోరారు. అలాగే గత పది నెల లుగా పెండింగ్లో ఉన్న జిపిఎఫ్ బకాం యిలు, రెండు సంవత్సరములగా పెం డింగ్లో వున్న సరెండర్ లీవ్ బకా యిలను చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా మహిళా విభాగం సహా అధ్యక్షురాలు హేమలత మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని , సిపిఎస్ రద్దు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులకు ఇళ్ల స్థలా లు కేటాయించాలని, పెండింగ్లో ఉన్న ఏ పి జి ఎల్ ఐ బకాయిలను వెంటనే విడుదల చేయడం తో పాటు మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి శేషుకుమారి ఉపాధ్య క్షురాలు మల్లేశ్వరి, జిల్లా సంయుక్త కార్యదర్శి లీలాబాయి, పద్మజ రోజా రాణి తదితరులు పాల్గొన్నారు.

# 'ఆడుదాం ఆంధ్ర' ఆటల పోటీలను ప్రారంభించిన పొన్నూరు మున్సిపల్ కమిషనర్ నయూం అహ్మద్



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు పట్టణంలోని జడ్పీ పాఠశాలలో బుధవారం నియోజకవర్గస్థాయి 'ఆడుదాం ఆంధ్ర 'ఆటల పోటీలను మున్సిపల్ కమిషనర్ నయుం అహ్మద్ ప్రారంభించారు. చేబ్రోలు– పొన్నూరు కబడ్డీ, పెదకాకాని– చేబ్రోలు మండలాల మహిళల బాడ్మింటన్ పోటీలు జరిగాయి. క్రికెట్ పోటీలు పిబిఎన్ కళాశాలలో జరుగుతున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్ మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థులలో దాగివున్న సృజనాత్మక శక్తిని వెలికి తీయవచ్చునన్నారు . విద్యతో పాటు వ్యాయామం ఆరోగ్యానికి మానసిక వికాసానికి దోహదపడుతుందన్నారు. ఎంఈఓ లు, ఆడుదాం ఆంధ్ర సిబ్బంది, పి ఈ టి లు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సైకో సీఎంని తరిమి కొడతాం : మొహమ్మద్ నసీర్



గుంటూరు, మేజర్ న్యూస్ : బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం లో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం పాత గుంటూరు 3 వ డివిజన్ బాలాజీ నగర్,లక్ష్మి నగర్ ప్రాంతంలో ఇంటిటికీ తిరుగుతు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చే సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నసీర్ గారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ రెడ్డి చేసిన అరాచక పాలనని అంతమొన్దించాలన్న రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షించే ప్రతి ఒక్కరూ ఉమ్మడి తెలుగుదేశం జనసేన పార్టీలను రాబోయే ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకొని గెలిపించుకోవాలని అప్పుడే మళ్ళీ రాష్ట్ర అభివృద్ధి గాడిలో పడుతుందని రాష్ట్రానికి పరిశ్రమలు వస్తాయని యువతకు ఉపాది అవకాశాలు వస్తాయని అవినీతి దోపిడీ లక్ష్యంగా పెట్టుకొని అరాచకం సృష్టిస్తున్న జగన్మోహన్ రెడ్డిని కలిసికట్టుగా అందరం ఇంటికి పంపించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు బట్టా రాజా, యల్లావుల అశోక్ కొలగాని సుబ్బారావు, తిరుమల రాజు, అల్లం బాజీ, యల్లవుల వీర్రాజు, పవన్, శ్రీను నాయక్, జెస్వంత్, రియాజ్, జమీర్, రహ మామునిస, నాయుడు మల్లికా,మరియు జనసేన నాయకులు :– మాదాసు శేఖర్, యద్ల తిరుప తమ్మ,జడ సురేష్,శ్రీకాంత్,ఫణి శర్మ, తదితరులు

# ఏసు మార్గం సర్వమానవాళికి అనుసరణీయం



పెదకాకాని మేజర్ న్యూస్ : పరమ పవిత్ర లోక రక్షకుడు తన జీవితాన్ని సర్వ మానవాళికి ఆదర్శంగా అనుసరించి చూపించారని ప్రేమ దయ క్షమా వంటి గుణాలతో ప్రతి ఒక్కరు జీవితాన్ని సంపూర్ణం చేసుకోవాలని సూచించారని ఆయన మార్గంలో పయనించడం శుభకరమని వి వి ఐ టి విద్య సంస్థల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ పేర్కొన్నారు బుధవారం మండల పరిధిలోని నంబూరు గ్రామంలో గల యేసు పవిత్ర హృదయ పుణ్యక్షేత్ర దశాబ్ది మహోత్సవములను వాసిరెడ్డి విద్యాసాగర్ పతాకావిష్కరణ చేసి ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంబూరు గ్రామ ప్రజలతో తనకు ఎంతో అనుబంధం ఉందని ముఖ్యంగా ఆర్సీఎం చర్చితో తనకు విడనా విడనాడని అనుబంధం కలిగిందని చర్చి ఆరంభం నుండి ప్రతి సంవత్సరం చర్చి మహోత్సవాలలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు నంబూరు గ్రామ ప్రజలు ఆధ్యాత్మిక చింతనతో దేవుని పవిత్ర కార్యక్రమాలు నిర్వహించుకొనుటకు యేసు పవిత్ర హృదయ పుణ్యక్షేత్రం ఆర్సీఎం చర్చి ఒక వేదికగా నిలిచిందని అన్నారు ప్రతి ఒక్కరి హృదయంలో ఆధ్యాత్మిక చింతన కలగజేయటానికి పాస్టర్లు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు గ్రామ పెద్దలు సమిష్టిగా చర్చి పురోభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు ఆర్సీఎం చర్చి కన్వీనర్ కూచిపూడి మోహన్ మాట్లాడుతూ వాసిరెడ్డి విద్యాసాగర్ పతాక ఆవిష్కరణతో ప్రారంభమైన యేసు పవిత్ర హృదయం పుణ్యక్షేత్ర దశాబ్ది మహోత్సవములు మూడు రోజులపాటు జరగనున్నాయని అన్నారు తొలి రోజు దివ్య బలి పూజతో పాటు ఆరాధన స్వస్థ ప్రార్థనలు రెవరెండ్ ఫాదర్ గంగారపు మరియానంద్ ఆధ్వర్యంలో జరుగుతాయని అనంతరం నృత్య పోటీలు ఉంటాయని అన్నారు 25వ తేదీ సాయంత్రం రెవెన్యూ ఫాదర్ ఉద్దోట చిన్నయ్య ఆధ్వర్యంలో ప్రార్థనలు జరుగుతాయని అన్నారు 26వ తేదీ ఉదయం 9:30 గంటలకు జపమాలతో కార్యక్రమాలు ప్రారంభమై మహోత్సవ సమిష్టి దివ్య బలిపూజ రెవరెండ్ డాక్టర్ భాగ్యయ్య ఆధ్వర్యంలో జరుగుతాయని అన్నారు సాయంత్రం కోలాటం కొవ్వొత్తుల సమర్పణ నంబూరు పురవీధుల యందు బాణా సంచాలతో యేసు పవిత్ర హృదయం మరియు మరియ మాత మహిమ రథోత్సవం జరు గుతుందని తెలిపారు సుమారు గా 105 సంవత్సరములు చరిత్ర కలిగిన సంబూరు కథోలిక సంఘము క్రీ.శ. 1900వ సంవత్సరమునకు పూర్వము గుంటూరు నందలి బొంగరాలజీడు విచారణలో ఉండేది. ఆనాడు గ్రామములోని కొన్ని క్యాథోలిక్ కుటుంబుకు సంబూరు నుండి గుంటూరు బొంగరాలబీడు RCM దేవాలయమునకు నడకతో వెళ్లి దివ్యబలి పూజలలో పాల్గొనేవారని. కథోలిక కుటుంబముల లో జ్ఞాన వివాహములు చేయు సమయములో మాత్రమే గురువులు సంబూరు గ్రామానికి వచ్చేవారని అన్నారు 1980వ సంవత్స రములో నంబూరు గ్రామ శివారు నందలి ఆనం దజ్యోతి (SJ) గురువుల యొక్క పరిధిలోనికి సం బూరు సంఘమును వీలీనం చేయుచూ అప్పటి గుంటూరు మేత్రాణులు గాలి బాలి అనుమతి ఇచ్చినారు. అప్పటి ఆనందజ్యోతి ముఖ్య గురువులు అయిన రెవ. ఫా? కుళ0దైరాజు (SJ) సంబూరు సంఘాన్ని దర్శించి 20 సెంట్ల గుడి స్థలమును స్థానిక విశ్వాసులైన కీశే కూచిపూడి జోజి మాస్టారు ఇతర సంఘ పెద్దల సహకారముతో కొనుగోలు చేసి ఒక పూరి గుడిసెను ఏర్పాటు చేసి. దానిలోనే ప్రార్థనలు, దివ్యబలి పూజలు నిర్వహించే వార న్నారు. 2003వ సంవత్సరము నుండి నంబూరు RCM సంఘాన్ని ఆత్మకూరు విచారణ పరిధిలోనికి కలుపగా అప్పటి విచారణ గురువులు కీ. శేఎం రెవ. ఫా యేరువ ఇగ్నేషియన్ సంఘమును ఆధ్యాత్మికంగా, ఆర్థికముగా, సాంఘీకముగా అభివృద్ధి చేయుటకు దోహదపడ్డారన్నారు 2011వ సంవత్సరములో సంబూరు గ్రామములో నెలకొన్న యేసు తిరుహృదయ సభ (SCJ) గురువుల లో ఒకరైన రెవ. ఫా ఆకుల ధర్మరాజు SCJ గారి చొరవతో ఆత్మకూరు విచారణ గురువులగారి అనుమతి మేరకు దివ్యబలి పూజలు, ఆధ్యాత్మిక కూటములు, స్వస్థత ప్రార్థనలు నిర్వహిస్తూ కథోలిక సంఘాన్ని ఆధ్యాత్మికంగా నిర్మించి బలపరిచారన్నారు. 2012వ సంవత్సరములో నంబూరు సంఘము ఒక విచారణగా పరిణితి చెందిందన్నారు 2011వ సంవత్సరములో జూన్ 3వ తేదీన ఆత్మకూరు విచారణ గురువులు కీశే రెవ. ఫా యేరువ ఇగ్నేషియన్ చేతుల మీదుగా దేవాలయ నిర్మాణమునకు శంఖుస్థాపన జరిగినది. గుంటూరు మేత్రాసునుల అనుమతితో రెవ. ఫా ఆకుల ధర్మరాజు SCJ వారు విచారణ గురువుగా బాధ్యతలు చేపట్టి సుమారు 85 లక్షల రూపాయల వ్యయముతో "యేసు పవిత్ర హృదయ దేవాలయము" ను నిర్మించడం జరిగిందన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే గుంటూరు మేత్రాసనంలోనే అతి ఎత్తైన దేవాలయముగా ఏసు పవిత్ర హృదయ పుణ్యక్షేత్రం పేరుగాంచిందన్నారు. దేవాలయము నిర్మాణమునకు గ్రామములోని విశ్వాసులు గ్రామస్థుల యొక్క కృషి ఎనలేనిది మరువలేనిది అన్నారు సంఘ పెద్దలు కనకరాజు మాట్లాడుతూ 2019వ సంవత్సరము నుండి విచారణ కర్తగా రెవ. ఫా పూదోట నవీన్ కుమార్ SCJ వారు సంఘాన్ని ఆధ్యాత్మికముగా, విద్యాపరంగా, ఆర్థికముగా సహాయ సహకారములు అందిస్తూ, సంఘాన్ని బలపరుస్తూ దేవాలయము యొక్క ప్రవేశ గోపురము, 14 స్థలములు, ప్రహరీగోడ, ఆరోగ్యమాత మందిరమును సహాయక విచారణ గురువులు అయిన రెవ. ఫాఎం కాకుమాను కిరణ్ సాగర్ SCJ, చర్చి కన్వీనర్, డాఎం కూచిపూడి మోహనరావు మరియు సంఘస్థుల సహకారముతో నిర్మించారన్నారు 2022వ సంవత్సరం జనవరి 26వ తేదీన గుంటూరు మేత్రాసునులు చింతాబత్తిన భాగ్యయ్య దీవెనలతో సంఘమునకు అంకితం చేశారన్నారు కార్యక్రమంలో చర్చి ఫాదర్ నవీన్ కుమార్ గ్రామ పెద్దలు బ్రహ్మారెడ్డి సంఘ పెద్దలు పవిత్ర హృదయ సభ్యులు ఆర్సీఎం యూత్ తదితరులు పాల్గొన్నారు

# జగన్ రెడ్డి ది ఆసరా పథకం కాదు అక్క చెల్లెమ్మ టోకరా పథకం - కోవెలమూడి రవీంద్ర



గుంటూరు, మేజర్ న్యూస్ : చంద్రబాబు గారు తీసుకొచ్చిన డ్వాక్రా వ్యవస్థను జగన్ రెడ్డి కూకటి వేళ్ళతో సహా పెకిలించి వేశారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...నోరు తెరిస్తే అక్కచెల్లెమ్మలంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పే జగన్ రెడ్డి ఆచరణాలు మహిళలను మోసం చేస్తున్నాడు.రాష్ట్రంలో కోటి 14 లక్షల మంది డ్వాక్రా మహిళలు ఉంటే 79 లక్షల మందికి ఆసరా అంటూ టోకరా వేయటం మోసం కాదా జగన్ రెడ్డి. చంద్రబాబు హయాంలో పొదుపు మహిళల కోసం నా వడ్డీ కింద ఐదు లక్షలు వరకు వర్తింపజేశారు అధికారుల వస్తే పది లక్షలు పైగా పెంచుతానని నమ్మించి తీరా అధికారం రాగానే మూడు లక్షల కోజించటం మహిళలను మోసం చేయడం కాదా. వృద్ధాప్యంలో ఆదుకుంటా అన్ని డ్వాక్రా మహిళలు దాచుకున్న 218 కోట్ల అభయాసం దారి మళ్లించింది మహిళా సంక్షేమ పథకం రెడ్డి. టీడీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీని పక్కకు అమలు చేసింది. 85 లక్షల మహిళలకు 3 విడతలుగా ఒకొక్కరికి పదివేల చొప్పున 8500 కోట్ల రుణాలు మాఫీ చేశారు. అందరికీ సమన్యాయం చేయాలనే లక్ష్యంతో పసుపు కుంకుమ పేరుతో 2018 19 లో పదివేల కోట్ల చెల్లించారుమహిళల మహిళల ఓట్లు వేయించుకొని పిచ్చి మద్యంతో మాంగల్యాలు తెంచటమే జగన్మోహన్ రెడ్డి మహిల్లో దరణమా అంటూ ప్రశ్నించారు.అంగన్వాడీ ఆశ వర్కర్లు గోపాల మిత్రులు రద్దు చేశాడు కళ్యాణ మిత్ర భీమా మిత్ర పసుమిత్ర పనిచేస్తున్న 7000 మంది పైగా మహిళా సిబ్బందిని తొలగించాడని కోవెలమూడి రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వేగంగా మంచినీటి పైపులైనుకు మరమ్మతులు



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు నగరంలోని బి.ఆర్.స్టేడియం రిజర్వాయర్ దగ్గర పైప్ లైన్ లీకు మరమత్తు పనులను వేగంగా చేపట్టాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు ఎస్.ఈ.(ఎఫ్ఏసి) సుందర్రామిరెడ్డి లీకు మరమత్తు పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బి.ఆర్.స్టేడియం రిజర్వాయర్ దగ్గర పంపింగ్ పైప్ లైన్ పై పలుమార్లు లీకులు ఏర్పడి త్రాగునీరు వృధా అవుతుందని, అలాగే రోడ్ పై రాకపోకలకు సమస్యగా ఉన్నందున మరమత్తు పనులను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపడుతున్నామన్నారు. పాత ఆర్.సి.సి. పైప్ ల స్థానంలో ఎంఎస్ పైప్ లను ఏర్పాటు చేస్తున్నామని, పనులను గురువారం నాటికి పూర్తి చేసి శుక్రవారం నుండి యధావిధిగా త్రాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని, పనులను ఇంజినీరింగ్ అధికారులు నేరుగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

## జగనన్నది జనరంజక పాలన



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జనరంజకపాలనతో జగనన్న సంక్షేమ ఫలాలను ప్రజల చెంతకు చేర్చారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు నగరం 22వ వార్డు, శ్రీనివాసరావు పేట, ఐటీసీ సమీపలోని వంగవీటి మోహన రంగా విగ్రహం వద్ద నుంచి బుధవారం సాయంత్రం మనతో మన రజినమ్మ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆద్యంతం పండుగ వాతావరణంలో కార్యక్రమం కొనసాగింది. బాణసంచాపేలుళ్లు, తీన్‌మార్, డీజే మోతలతో ఆప్రాంతమంతా దద్దరిల్లింది. పూల వర్షం కురిసింది. భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వల్ల ఎంతో లబ్ధి పొందామని జనం సంతోషం వ్యక్తం చేశారు. అడుగడుగునా మంత్రికి నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి పని చేసిన తొలి ముఖ్యమంత్రి గా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఈ దేశంలోనే రికార్డు సృష్టించారని తెలిపారు. సంక్షేమానికి పెద్ద పీట వేసిన ప్రభుత్వం తమదని పేర్కొన్నారు. డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా ఏకంగా రూ.5 లక్షల కోట్ల లబ్ధి ప్రజలకు చేకూర్చిన మనసున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని కొనియాడారు. కోవిడ్ సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తమ ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుందని తెలిపారు. ఎంత ఖర్చయినా వెనుకాడకుండా ప్రజలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించిన ఏకైక రాష్ట్ర ప్రభుత్వం ఏపీ ప్రభుత్వం మాత్రమే అని తెలిపారు. విద్య, వైద్యం, వ్యవసాయం లాంటి కీలక రంగాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ, చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా గొప్ప గొప్ప సంస్కరణలు తీసుకొచ్చి అమలు చేసిన గొప్ప ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని తెలిపారు. ఎమ్మెల్సీ ఏసురత్నం మాట్లాడుతూ జగనన్నకు వచ్చే ఎన్నికల్లో అంతా అండగా ఉండాలన్నారు. మేయర్ కావటి శివ నాగమనోహర్ నాయుడు మాట్లాడుతూ జగనన్నతో నే బడుగులకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, మండల ఇన్‌చార్జిలు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, నాయకులు, సచివాలయ కన్వీనర్ల, గృహసారథులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెనాలి నియోజకవర్గం ప్రజా యాత్రలో పాల్గొన్న మొహమ్మద్ నసీర్



గుంటూరు, మేజర్ న్యూస్ : తెనాలి నియోజకవర్గంలో మాజీ మంత్రివర్యులు తెనాలి నియోజకవర్గ ఇన్చార్జ్ ఆలపాటి రాజేంద్రప్రసాద్ చేపట్టిన ప్రజా యాత్ర లో పాల్గొని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ మొహమ్మద్ నసీర్ బుధవారం వివరించారు ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ జగన్ రెడ్డి వచ్చాక రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని అరాచకా పాలనను ప్రజలకు తెలియజేయడానికి మాజీ మంత్రి ఆలపాటి రాజా చేపట్టిన ఈ ప్రజా యాత్ర ఎంత స్ఫూర్తిదాయకమని బాబు షిరిడి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రజల్లో తీసుకెళ్లడానికి ఈ ప్రజా యాత్ర ఎంతో దోహదపడుతుందని స్థానికంగా ఉన్న వైసిపి ఎమ్మెల్యే ఎలా నియోజకవర్గా అభివృద్ధిని ఆటకేకించడాని రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని అలాగే తెనాలి నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే రాజాగ ఎమ్మెల్యేగా రావాలని తెలియచేసారు ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు ముప్పవరపు భారతి, యల్లవుల అశోక్, నాయబా, రబ్బానీ, వెళచురి కిరణ్, గుడిపల్లి వాణి, రహమునిస, ఖాసీం,గొల్ల ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు

## వాలీబాల్ ఫైనల్ మ్యాచ్ ప్రారంభం



మంగళగిరి మేజర్ న్యూస్ : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని డాన్ బాస్కో స్కూల్లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం నిడమర్రు, రవీంద్ర పాడు,జట్టుల మధ్య జరిగే వాలీబాల్ ఫైనల్ మ్యాచ్ ని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ గంజి చిరంజీవి, ఎంటిఎంసీ అధ్యక్షులు దొంతి రెడ్డి వేమారెడ్డి, ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. క్రీడల పట్ల యువకులు ఆసక్తిని పెంచుకోవాలని అన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు యు. కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ కిట్ల పంపిణీ



మంగళగిరి మేజర్ న్యూస్: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మ దినం సందర్భంగా పట్టణంలో ని పార్క్ రోడ్డు వద్ద 31,32 వార్డులలోకు చెందిన యువతకు తెలుగు యువత నాయకులు షేక్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో రెండు వాలీబాల్ కిట్లను మంగళవారం రాత్రి అందచేశారు. కార్యక్రమంలో పిల్లి సంపత్ షేక్ కరిముల్లా, ఖాదర్ హుస్సేన్ ఎస్ మిక్కాయ ల్సయ్యద్ సయ్యద్ ఖలీల్ నిమ్మన నాగేశ్వరావు మోడీ తిరుపతయ్య కొసనం బాబ్జి సయ్యద్ మహబూబ్బాషా సయ్యద్ నాగుర, తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఎన్ యు ను సందర్శించిన ఫ్రాన్స్ అంబాసిడర్



మంగళగిరి మేజర్ న్యూస్: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయాన్ని ఇండియాలో ఉన్న ఫ్రాన్స్ దేశానికి చెందిన అంబాసిడర్ క్యాంపస్ ఫ్రాన్స్ మేనేజర్ మెర్రిన్ రైఖాన్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఫ్రాన్స్ లో భారతీయ విద్యార్థులకు ఇంజనీరింగ్, ఫార్మసీ, మేనేజ్మెంట్ కోర్సులలో చదువుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, తదనగుణంగానే స్కాలర్షిప్లు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఆమే వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంలో ఫ్రాన్స్ తో ఏఎన్యూ ఎం ఓ యూ కుదుర్చుకునేందుకు ప్రాథమిక చర్చలు జరిగాయి. దీని ద్వారా విద్యార్థులు, అధ్యాపకులు రెండు దేశాల విశ్వవిద్యాలయాల్లో చదువుకోవడం, పరిశోధనలు చేసుకునే అవకాశాలు ఉండేలా చర్చించారు. భారతీయ విద్యార్థులు అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ లకు ఉన్నత విద్యకు వెళుతున్న సందర్భంలో ఫ్రాన్స్ లో ఉన్న అవకాశాలను రైఖాన్ వివరించారు. అక్కడి విశ్వవిద్యాలయాలలో ప్రవేశాలు పొందాలని కోరారు. అలాగే ఏ ఎన్ యు ఆన్లైన్లో బోధిస్తున్న ఫ్రెంచ్ భాషను విద్యార్థులు నేర్చుకుని అవగాహన పెంచుకోవాలని అన్నారు. రాబోయే రోజుల్లో భారత్ కు ఫ్రాన్స్ కూడా మంచి విద్యా ,పరిశోధన భాగస్వామిగా నిలుస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో రెక్టార్ ప్రొఫెసర్ పి. వరప్రసాద్ మూర్తి , రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. కరుణ, ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. చెన్నారెడ్డి లను ఫ్రాన్స్ విశ్వవిద్యాలయాలతో ఏఎన్యూకు మధ్య ఎంఓయూ పై పరిశీలన చేయాలని వీసి ఆదేశించారు. అనంతరం రైఖాను ను వీసీ ఘనంగా సత్కరించారు.

## జననాయక్ కర్పూరి ఠాగూర్ భారతరత్న అవార్డు బీసీలకు గర్వకారణం



గుంటూరు మేజర్ న్యూస్: డొక్కా, జంగా, తాటికొండ బహుజన ప్రజా సంఘాలు బీహార్ మాజీ ముఖ్యమంత్రి జననాయక్ కర్పూర ఠాగూర్ అమరజీవి సామాజిక న్యాయ బహుజన నేత ఓ బి సి రాజకీయ ఉద్యమాలకు నాంది పలికి నాయకత్వ దార్శికతతో చెరగని ముద్ర వేసుకున్న జననాయక్ శత జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వము భారత రత్న అవార్డు ఇచ్చిన సందర్భంగా గుంటూరు స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ జేఏసీ బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు అధ్యక్షత కార్పొరేట్ ఠాగూర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక వరప్రసాద్ మాట్లాడుతూ ఈ దేశంలో బడుగు బలహీన వర్గాల ప్రతినిధిగా మొత్తం సమాజానికి వన్నె తెచ్చే విధముగా ఓ బి సి వర్గాలలో గొప్ప రాజకీయ చైతన్యం తెచ్చిన గొప్ప రాజకీయ నేత అని ఇలాంటి మహానుభావులకు భారతరత్న అవార్డు ఇవ్వటం అంటే బీసీ సమాజానికి గర్వకారణం అని పేర్కొన్నారు. ఈ దేశంలో పేదవర్గాలంతా సమైకమై కర్పూరి ఠాగూర్ ఆశయాలను ముందుకు తీసుకొచ్చి తీసుకు వెళ్లినప్పుడు మాత్రమే సామాజిక న్యాయం జరుగుతుందని రాజ్యాధికారానికి సేవ అవుతా మని తెలిపారు. ఎమ్మెల్సీ రాష్ట్ర బీసీ సంఘాల ప్రతినిధి జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ బీసీలు రాజ్యాధికార దిశగా ఆలోచన కూడా లేని రోజుల్లో బీహార్లో ముఖ్యమంత్రి స్థానాన్ని కైవసం చేసుకుని ఆత్మగౌరవ పోరాటం లో ఎంతో ముందడుగు వేసిన ఘన చరిత్ర కార్పొరేట్ ఠాగూర్దని తెలిపారు. భారతదేశంలో ఆయ న నాయకత్వాన్ని అందిపుచ్చుకొని ఆయన ఆదర్శంగా తీసుకొని రాజకీయంగా ఎందరో మహానుభావులు ముందడుగు వేశారని అతి సాధారణమైన చిన్న కులంలో జన్మించి రాజ్యాధికారంలో వాటా దక్కుతుందని నమ్మి అధిక జనాభా అధిక జనాభా కలిగిన బీసీలకు రాజ్యాధికారంలో వాటా కోసం ప్రణాళిక బద్ధంగా పనిచేస్తే తప్పక మన హక్కుల్ని మనం సాధించుకోవచ్చు అని బిజీ జీవితంలో సాధ్యం చేసిన ఘన చరిత్ర కలిగిన వ్యక్తి కార్పొరేట్ ఠాగూర్ అని ఆయనకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇవ్వటం మొత్తం సమాజం గర్విస్తుందని హర్షిస్తున్నది అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు మాట్లాడుతూ క్షవరవృత్తిని మొదలుకొని రాజకీయాల వరకు ముఖ్యమంత్రి స్థానాన్ని రెండుసార్లు కైవసం చేసుకొని ఆత్మగౌరవంతో కొనసాగితే సాధించలేనిదంటు ఏమి ఉండదని నిజ జీవితంలో అసాధ్యాన్ని సాధ్యం చేసిన రాజకీయ ఘనుడు ఎందరో రాజకీయ నేతలకి ఆదర్శమూర్తి జననాయక్ కర్పూరి ఠాగూర్ అని ఉద్బోధించారు. జ్యోతిరావు పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పెరియార్ రామస్వామి కర్పూరి ఠాగూర్ లాంటి వారు ఈ సమాజానికి దిక్సూచి అని రాజ్యాధికారంలో వాటా దక్కించుకోవడానికి ఈ మహానుభావులు యొక్క సమస్యలను మనం తూచా తప్పకుండా ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఈ సమాజం మీద ఉందని పేర్కొన్నారు. సామాజిక న్యాయ కేంద్రం కన్వీనర్ వై కోటేశ్వరరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలలో ఎందరో నేతలకి రాజకీయ దిక్సూచిగా ఉన్న బడుగుల సంఘుసంస్కర్త కర్పూరి ఠాగూర్ కి భారతరత్న అవార్డు ఇవ్వటం ఎంతో హర్షించదగిన విషయమని ఆయన చేసిన సేవలను ప్రచురణల ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలలో ఒక ఉద్యమం లాగా తీసుకొని వెళ్లాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతో ఉందని ఆ బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన నేత జి ఆర్ భగత్ సింగ్ బీసీ మహాజన అధ్యక్షులు ఉగ్గంసాంబశివరావు రజకజన సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు బిసి ఎంప్లాయ్ గౌరవ సలహాదారులు పివి రమణయ్య ముస్లిం ఆకుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే ఖాజావలి ఆర్ పి ఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి విప్పర్ల ముత్తయ్య నాయి బ్రాహ్మణ జేఏసీ గుంటూరు అర్బన కమిటీ కన్వీనర్ టి హరినాథ్ బాబు హాయ్ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు అశ్విని వెంకటేశ్వర్లు పిల్లొట్ల మోహన్ రావు బహుజన ఐక్యవేదిక ఆర్గనైజర్ గంటా ప్రభుదాసు రజక మహిళా సంఘం నాయకురాలు వేంపాటి విజయలక్ష్మి భీమ్ సేవ దళ్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపు నీలాంబర%శీ% బీసీ కళామండలి కన్వీనరు కొల్లూరు నాగేశ్వరావు అనేకమంది నాయి బ్రాహ్మణ బీసీ భోజన ప్రజాసంఘాల నేతలు పాల్గొని ప్రసంగించిన వారిలో ఉన్నారు.

## ఘనంగా దూళిపాళ్ల వీరయ్య చౌదరి వర్ధంతి



పొన్నూరు మేజర్ న్యూస్ : పాడి రైతుల ఆరాధ్యుడు, క్షీరవిప్లవుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ రెవెన్యూ శాఖ మాత్యులు మరియు సంగం డెయిరి మాజీ చైర్మన్ స్వర్గీయ ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి 30వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు సంగం డెయిరి చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ చింతలపూడి గ్రామంలో గల స్వర్గీయ శ్రీ ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి స్మృతి వనం (సమాధికి) పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు మరియు పాడి రైతులు పాల్గొని నివాళులు అర్పించడం జరిగింద. పాడి రైతుల ఆరాధ్యుడు, క్షీరవిప్లవుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ రెవెన ప్రత్తిపాడు టిడిపి ఇన్చార్జ్ మాజీ ఐఏఎస్ అధికారి బూర్ల రామాంజనేయులుచింతలపూడి గ్రామం చెరువు వద్ద గల స్వర్గీయ శ్రీ ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం పొన్నూరు పట్టణంలోని విగ్రహా నికి పూలమాలలు వేసి ఇవాళ నేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రెవెన్యూ మంత్రిగా సంఘం డైరీ చైర్మన్గా ఆయన చేసిన సేవలు అమోఘం అన్నారు. పాడి రైతుల సంక్షేమం కోసం చేయడం ద్వారా వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపో యారు. జోహార్ ధూళిపాళ్ల వీరయ్య చౌదరి జోహార్ అని నినాదాలు చేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో కొనసాగుతున్న ప్రీమియర్ లీగ్ -2 పోటీలు




మంగళగిరి మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని నియోజకవర్గ తెలుగు యువత ఆధ్వార్యాన నారా లోకేష్ క్రీడా ప్రాంగణం (భోగి ఎస్టేట్స్)లో మంగళగిరి ప్రీమియర్ లీగ్ -2 క్రికెట్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. క్రీడాకారులు అబ్బురపరిచే బ్యాటింగ్, బౌలింగ్తో అదరగొడుతున్నారు. 16వ రోజు అయిన బుధవారం నాడు ఫ్యాక్టరీ సీసీ జూనియర్స్ వర్సెస్ లోకల్ లెవెన్ మధ్య జరిగిన మ్యాచ్లో లోకల్ లెవెన్ విజయం సాధించింది. డీజే 2023 వర్సెస్ ఫ్యాక్టరీ సీసీ మధ్య జరిగిన మ్యాచ్లో డీజే 2023 గెలుపొందింది. వడ్డేశ్వరం లెవెన్ వారియర్స్ వర్సెస్ యూసీ లెవెన్ మధ్య జరిగిన మ్యాచ్లో యూసీ లెవన్ జట్టు, ఆంధ్ర బుల్లెట్స్ వర్సెస్ రైడర్స్ లెవెన్ మధ్య జరిగిన మ్యాచ్లో రైడర్స్ లెవెన్ జట్టు, బాషా 786 వర్సెస్ తాడేపల్లి థండర్స్ మధ్య జరిగిన మ్యాచ్లో బాషా 786 జట్లు విజయం సాధించాయి. ప్రతీ మ్యాచ్లో మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్గా నిలిచిన క్రీడాకారు డికి తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వా హ కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో రూ.రెండు వేల నగదు బహుమతి, ట్రోఫీ, క్రీడాకారులందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు. అలాగే సిక్స్ కొట్టిన ప్రతి క్రీడాకారుడికి రూ. వెయ్యి నగదు బహుమతిని జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో అందజేశారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ. 2 లక్షలను నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి మరియు మాలపాటి పుల్లయ్య చౌదరి, ద్వితీయ బహుమతి రూ. లక్షను సీనియర్ నాయకులు ఇట్టా పెంచలయ్య, తృతీయ బహుమతి రూ. 50 వేలను యర్రబాలెం టీడీపీ గ్రామ కమిటీ ఆర్థిక సహకారంతో అందించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# బాలికలలో దృఢ సంకల్పం ధైర్యాన్ని నింపుదాం







## ఆకాశమే హద్దుగా బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి

## ఉన్నత స్థితికి చేరేలా బాలికలకు అండగా ఉందాం

### జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** లింగ వివక్షతను రూపుమాపి బాలికలు దృఢ సంకల్పం, ధైర్యంతో ఆకాశమే హద్దుగా ఉన్నత స్థాయిని చేరుకునేలా ప్రతిఒక్కరు అండగా నిలవాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీ రావు అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లో బుధవారం బిషప్ అజరయ్య పాటశాలలో నిర్వహించిన బాలిక దినోత్సవం కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బాలికలలో దృఢ సంకల్పాన్ని ధైర్యాన్ని నింపి స్వతంత్రంగా ఉన్నత స్థితికి చేరుకునేలా ప్రోత్సహించటంలో తల్లిదండ్రులు స్వచ్ఛంద సంస్థలు అధికారుల పాత్ర కీలకమన్నారు. బాలికలు కన్న కలలు నిజం చేసుకొని వారి ఆకాంక్షలను నెరవేర్చుకునేందుకు తోడుగా నిలవాలన్నారు. విద్య, ఉద్యోగ అవకాశాలతో పాటు అన్ని రంగాలలో ముందుండేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను బాలికలు అందిపుచ్చుకొనేందుకు కృషి చేద్దామన్నారు. సమాజంలో అక్కడక్కడ ఉన్న పక్షపాత భావజాలాన్ని ఎదుర్కొనే శక్తియుక్తులను బాలికలకు అందించేందుకు ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు సహకరించాలన్నారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు కుటుంబ వ్యవస్థ గురించి చిన్ననాటి నుండే బాలికలకు తెలియ చెప్పి పాచ్యాత్య ధోరణులకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు శ్రద్ద పెట్టాలన్నారు. సమాజంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న అసమానతల గురించి అవగాహన కల్పించేల పాఠశాలలు కళాశాలల్లో ప్రత్యేకంగా అవగాహన సదస్సులను నిర్వహించి చైతన్యవంతులను చేయాలన్నారు. విద్య, ఆరోగ్యం, పోషకాహారం వంటి అంశాలలో సమాన అవకాశాల కోసం మాత్రమే కాకుండా బాలికలకు వారి హక్కుల గురించి అవగాహనను పెంపొందించడం, బాల్య వివాహాలు, వివక్ష, బాలికలపై హింస వంటి సమస్యలపై పరిష్కరించేందుకు కృషి చేస్తామని అందరం ప్రతిజ్ఞ పూనాలన్నారు.

బాలికలపై వివక్షతను నివారించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని బాలురు, బాలికలు ఇద్దరు సమానమేనన్నా సంకేతాన్ని బలంగా వినిపించేలా చర్యలు తీసుకొంటుందన్నారు. బాల్య వివాహాలు, పోషకాహార లోపం నివారణ లింగ ఆధారిత హింస నుండి బాలికలను రక్షించడం వంటి అంశాలలో ప్రభుత్వం కల్పించిన చట్టాలను సమర్ధవంతంగా అమలు చేసినప్పుడే సత్ఫలితాలు వస్తాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పురుషులతో సమానంగా బాలికలకు కల్పిస్తున్న అవకాశాల వలన బాలికల విద్య శాతం పెరిగి బాల్య వివాహలు గణనీయంగా తగ్గిపోయాయన్నారు. ఆశయాలను సాధించడానికి, స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోనే విషయంలో బాలికలు ముందుంటున్నారు. బాలికలు అనేక శారీరక సవాళ్లను ఎదుర్కొంటున్నారని యుక్తవయస్సు వచ్చిన తర్వాత శారీరక మార్పులకు లోనవుతారని, పోషకాహార లోపంతో బాధపడే మహిళల్లో కొన్ని ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయన్నారు. బాలికలలో ఆరోగ్య సమస్యలను పరిష్కరించేందుకు వైద్య పరీక్షలను నిర్వహించి పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. బాలికల పట్ల అసమానత్వం విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, గౌరవం, బాల్య వివాహల గురించి అవగాహన కార్యక్రమాలను నిర్వహించటంలో స్వచ్ఛంద సంస్థలు మరింత కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు కోరారు. మార్పు ట్రస్ట్ సహకారంతో విద్య, సాంస్కృతిక, క్రీడా రంగాలలో ప్రతిభకనపరచిన బాలికలకు జిల్లా కలెక్టర్ జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారిణి జి. ఉమాదేవి, గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. శ్రీనివాసరావు, బిషప్ అజరయ్య కళాశాల ప్రిన్సిపల్ సంధ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయిని జయశ్రీ, సీఆర్ఎఫ్ ప్రోగ్రాం డైరెక్టర్ ఫ్రాన్సిస్ తంబీ, సి డబ్ల్యు సి చైర్ పర్సన్ సువార్త, మానసిక వైద్యురాలు డా. కృష్ణకుమారి, మార్పు ట్రస్ట్ ప్రతినిధి సాధిక్, సీడీపీవోలు జి. మంగమ్మ, నాగమణి, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహిళలకు జగన్ సర్కార్ ఇచ్చేది గోరంత...దోచేది కొండంత...



**నందిగామ, జనవరి 24, మేజర్ న్యూస్:** పట్టణం లోని కాకాని నగర్ మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కార్యాలయంలో బుధవారం ఆంధ్ర రాష్ట్ర మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఖం డించారు. మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య వారి కార్యాలయంలో ఒక ప్రకటనలో మాట్లాడుతూ డ్వాక్రా రుణమాఫీ, పసుపు కుంకుమ ద్వారా చంద్రన్న పాలనలో కోటిమంది మహిళలు ఒక్కొక్కరు సమా నంగా రూ. 20 వేలు లబ్దిపొందారు.జగన్ రెడ్డి పాలనలో ఒక్కొక్క మహిళ పొందిన లబ్ది రూ. 15 వేలకు తగ్గిపోయింది. ఈ రకంగా 50 లక్షలమంది డ్వాక్రా మహిళలకు జగన్ రెడ్డి టోకరా వేశారు.నేడు రాష్ట్రంలో కోటీ 14 లక్షలమంది డ్వాక్రా మహిళలుంటే 79 లక్షలకే కుదించారు. ఈ రకంగా 35 లక్షలమందికి మొండిచేయి చూపారు.భార్యాబిడ్డలు తినాల్సిన మందు బాబుల కష్టార్జితాన్ని మద్యం ద్వారా జగన్ రెడ్డి దోచుకుతింటున్నాడు.కొని తినే ప్రతి వస్తువు పై ధరలు పెంచి ఒక్కో కుటుంబంపై 57 నెలల పాలనలో రూ.3 లక్షల భారం మోపారు.జగన్ ఇచ్చేది గోరంత దోచేది కొండంత. సెంటు పట్టాల ఇళ్ల నిర్మాణం పేరుతో మహిళలను అప్పులపాలు చేశారు. టిడ్కో ఇళ్లు లబ్దిదారులకు ఇవ్వలేదని తెలిపారు.

# బంగారు భవిష్యత్ దిశగా ఆత్మ విశ్వాసంతో అడుగేయాలి



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వాలు అమలుచేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసి బంగారు భవిష్యత్తును సొంతం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు విద్యార్థినులతో అన్నారు. బుధవారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా విజయవాడలోని మేరీ స్టెల్లా కాలేజీలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, పోలీసు శాఖ, మేరీ స్టెల్లా కాలేజీ, ఫోరమ్ ఫర్ చైల్డ్ రైట్స్, సంయుక్త ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు.. వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి బాలికా దినోత్సవం, బాలికల హక్కుల పోస్టర్లను ఆవిష్కరించి బాలికా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. బాలికలకు, మహిళలకు బాసటగా నిలిచేలా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, లింగ వివక్షత, మానవ అక్రమ రవాణా తదితర సమస్యలను ప్రస్తావించి.. వాటి నిర్మూలనకు సమష్టి భాగస్వామ్యం అవసరమని పేర్కొ న్నారు. లింగ వివక్షతను రూపుమాపి.. సమసమాజ స్థాపన అనేది వ్యక్తి నుంచి కుటుంబం నుంచే మొదలు కావాలన్నారు. ప్రస్తుతం ఉపాధి పరంగా అమ్మాయిలకు మంచి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని.. తమ హక్కుల గురించి తెలుసుకొని బాగా చదువుకొని ఉన్నత కెరీర్‌ను సొంతం చేసుకోవాలని సూచించారు. మేరీ స్టెల్లా కళాశాలలో ప్రాజెక్టు ఆధారిత విద్యా విధానానికి ప్రాధాన్యతనిస్తున్నందున గర్ల్ చైల్డ్ సమస్యల పరిష్కారానికి సంబంధించిన ప్రాజెక్టులపైనా దృష్టిసారించి.. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలకు సహకారం అందించాలని సూచించారు. ఓటు హక్కు నమోదు, ఓటు హక్కు వినియోగం, ఎథికల్ ఓటింగ్‌పైనా కలెక్టర్ డిల్లీరావు కార్యక్రమంలో మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపల్ డా. సిస్టర్ రేఖ మాట్లాడుతూ అమ్మాయిలు తమ భవిష్యత్ ప్రణాళిక, హక్కులతో పాటు జీవితంలో ఎదురయ్యే అవరోధాలను అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు. చైల్డ్ హెల్ప్‌లైన్–1098, పోలీస్–100/112, ఉమెన్ హెల్ప్‌లైన్–181పైనా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అధికారి జి.ఉమాదేవి, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ కె.శ్రీనివాసరావు, దిశ పోలీస్ ఇన్‌స్పెక్టర్ వాసవి, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా సమన్వయకర్త ఎ.రమేశ్, బర్డ్స్ ఎన్‌జీవో ప్రతినిధి కె.ప్రకాష్ కుమార్, కళాకారులు ఆర్.పిచ్చయ్య, కళాశాల కరస్పాండెంట్ డా. లేన క్వాడ్రాస్, సోషల్ వర్క్ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ సిస్టర్ సహాయ మేరీ, సిస్టర్ లావణ్య, ఉషా కుమారి, డా. లిటిల్ ఫ్లవర్, స్వప్న, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగ చెక్‌ల నిర్మూలన



**విజయవాడ, మేజర్ న్యూస్ :** జిల్లాలోని ఖజనా కార్యాలయాల్లో నిరుపయోగంగా ఉన్న ఎంఐసీఆర్, సీటీఎస్ చెక్ పుస్తకాలను దహనం చేసి.. నిర్మూలించడం జరిగిందని జిల్లా ఖజానాధికారి ఎం.హెచ్.రహమాన్ తెలిపారు. బుధవారం విజయవాడ (తూర్పు)లోని ఉప ఖజానా కార్యాలయం ఆవరణలో చెక్ పుస్తకాల నిర్మూలన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఖజానా అధికారి ఎం.హెచ్.రహమాన్ మాట్లాడుతూ జీవోఎంఎస్ నెం.135 ప్రకారం జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు నిరుపయోగంగా ఉన్న 4,666 చెక్ పుస్తకాలను దహనం చేసినట్లు తెలిపారు. ఏసీపీ కె.వెంకటేశ్వరరావు, సెకండ్ ఏడీజే కోర్టు సీఏవో కె.రామారావు, కలెక్టరేట్ ఏవో ఇంతియాజ్ పాషా, డీపీవో జయచంద్రగాంధీ, విద్యాశాఖ ఏడీ జి.రాజేశ్వరి తదితరుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగినట్లు తెలిపారు. 2018, ఏప్రిల్ 1 నుంచి ఆన్ లైన్లో చెల్లింపులు చేస్తున్న నేపథ్యంలో చెక్ లు నిరుపయోగంగా ఉన్నట్లు తెలిపారు. కొత్తపేట ఫైర్‌స్టేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాసరావు, సిబ్బంది పర్యవేక్షించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఏటీవోలు వి.సుబ్రహ్మణ్యం, పీవీ రమణారావు, ఉప ఖజానా అధికారి కాకాని నాగేశ్వరరావు, ఎస్‌టీవోలు బి.మోహనరావు, శేషకుమార్, కె.మల్లేశ్వరరావు, బి.సతీష్, ఎస్.ప్రఫుల్ కుమార్, ఎం.కృష్ణారావు, అర్షద్ ఒమర్, ఎన్.సత్యనారాయణ, ఎల్.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర టైపిస్ట్స్, స్టెనోగ్రాఫర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర టైపిస్ట్స్ అండ్ స్టెనో గ్రాఫర్స్ అసోసియేషన్ 2024 డైరీని బుధవారం కృష్ణా జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వీర్ల జ్యోతిబసు, డి.ఆర్.డి.ఎ.పిడి. పి ఎస్ ర్ ప్రసాద్ కృష్ణా, మచిలీపట్నం వారి చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టైపిస్ట్ స్టెనోగ్రాఫర్స్ అసోసియేట్ ప్రెసిడెంట్ కొలుసు ఏసుబాబు, ఉమ్మడి కృష్ణాజిల్లా టైపిస్ట్స్ అండ్ స్టెనోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి.వి.ఎస్.వి. ప్రసాదరావు, వివిధ డిపార్ట్మెంట్ల టైపిస్టులు పాల్గొన్నారు.

## ప్రముఖ బిల్డర్ నరసింహారావు అనారోగ్యంతో మృతి



**నందిగామ, జనవరి 28, మేజర్ న్యూస్:** ప్రముఖ బిల్డర్ గాడిపర్తి నరసింహారావు అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. వారి హఠాన్మమరాణాన్ని చింతిస్తూ నందిగామ పట్టణం నెహ్రూ నగర్‌లో ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి తెదేపా శ్రేణులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కంసాని సత్యవతి, కొండూరు వెంకటరమణ, అమ్మినేని జ్వాల ప్రసాదు, బొందలపాటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష 2 కార్యక్రమం



**నందిగామ, జనవరి 24, మేజర్ న్యూస్ :** పురపాలక సంఘ పట్టణ పరిధిలో ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "జగన్న ఆరోగ్య సురక్షా – 2" కార్యక్రమమును 9 వ సచివాలయం డి.వి.ఆర్ కాలనిలో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్ జయరాం మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ఇప్పుడు ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి వాకబు చేసి, ముందస్తుగానే వారి ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిలో ఉన్న ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి ప్రభుత్వ సిబ్బంది వాకబు చేస్తారని, ఆ తర్వాత వైద్య శిబిరాల్లో పరీక్షలు చేసి అవసరమైన వారికి మెరుగైన వైద్యం అందిస్తారని వెల్లడించారు. దీని ద్వారా ఆరోగ్య సమస్యలు మరింత పెద్దవై, చికిత్సకు లొంగని దశకు చేరకుండా ముందుగానే గుర్తించి, వైద్యం అందించి, ఆరోగ్యవంతులుగా చేయడం ఈ కార్యక్రమము యొక్క ఉద్దేశ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొడాలి నానికి భూకబ్జాలు, మట్టి, ఇసుక దోపిడీ, జూద క్రీడలు తప్ప, ప్రజల కష్టాలు పట్టవు



**గుడివాడ, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే కొడాలి నానికి భూకబ్జాలు, మట్టి, ఇసుక దోపిడీ, జూద క్రీడలు తప్ప, ప్రజల కష్టాలు పట్టవని టీడీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు విమర్శించారు. టీడీపీ గుడివాడ ఇన్చార్జి వెనిగండ్ల రాము నేతృత్వంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు గుడివాడ 8, 9 వార్డుల్లో బుధవారం సాయంత్రం నిర్వహించారు. పెద్దవీది సంఘం బడి వద్ద వెనిగండ్ల రాముకు టిడిపి జనసేన పార్టీల శ్రేణులు, ప్రజానీకం ఘన స్వాగతం పలికారు. ఎన్నికలప్పుడే కనిపిస్తూ, నీచ రాజకీయాలకు పాల్పడే వ్యక్తులను సాగనంపకపోతే చాలా నష్టపోవాల్సి వస్తుందని రావి ప్రజలను కోరారు. తెల్లారితే హైదరాబాదులో కూర్చునే ఎమ్మెల్యేకు గుడివాడ ప్రజల సమస్యలు ఏం తెలుస్తాయని, గుడివాడ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండే వెనిగండ్ల రామును గెలిపించుకోవాలని జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ కోరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వేదికగా టిడ్కో ఫ్లాట్లు అమ్ముకాలు జరుగుతున్నాయని వెనిగండ్ల విమర్శించారు. ఈ సందర్భంగా టీడీపీ అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ, అభివృద్ధి పథకాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, మాజీ ఎంపీపీ గుత్తా చంటి, జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, 8వ వార్డు టిడిపి అధ్యక్షుడు ఆరేపల్లి పాండు, నాయకులు వడ్డాది నాగరాజు,చుక్కా శేషు, చీకటి శేషుబాబు, దిలీప్, గొర్జిసూర్యనారాయణ, శీలం తాతయ్య, ఆచంట గంగాధర్ రావు, జనసేన అద్యక్షులు యస్.సత్యనారాయణ, పడాల పూర్ణ, పల్లంట్ల షణ్ముఖ, గుడివాడ టిడిపి, జనసేన ముఖ్య నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ టీడీపీ, అనుబంధ విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ రథసారథి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

## జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక రాము.



**కృత్తివెన్ను జనవరి 24 మేజర్ న్యూస్ :** సంక్షేమ రథసారథి మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కృష్ణాజిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారికా రాము అన్నారు. వైయస్సార్ ఆసరా కార్యక్రమాన్ని పురస్కరించుకుని బుధవారం కృత్తివెన్ను మండలంలోని చిన్న గొల్లపాలెం దీవిలో చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని వెలుగు ఆధ్వర్యంలో, స్థానిక సర్పంచ్ పెనుమాల సునీల్ అధ్యక్షతన చేపట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ హారిక రాము మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాల్లో మహిళలకే అగ్రస్థానం ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి పథకం మహిళల అభ్యున్నతికి ఉపయోగపడే విధంగా కృషి చేశారని కొనియాడారు. ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా రుణమాఫీని విడతల వారీగా చెల్లించడం జరిగిందని నాలుగో విడతలో భాగంగా కృతవెన్ను మండలానికి సంబంధించి సుమారు రూ.11 కోట్ల వరకు మహిళల ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి మహిళ జగనన్నకు తోడుగా నిలబడి మరల ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. తొలుత వైసిపి పెడన నియోజవర్గ ఇంచార్జ్ ఉప్పాల రాము మాట్లాడుతూ జగనన్న ప్రతి కుటుంబానికి అభివృద్ధి ఫలాలు అందించారని నావల్ల మీకు మేలు జరిగితే మరల ఆశీర్వదించమని కోరుతున్నారని అలాంటి దమ్మున్న నాయకుడు నిజాయితీ గల నాయకుడ్ని మనం చూడలేదని ఇక ముందు కూడా చూడలేమన్నారు. పేదల పక్షపాతి జగనన్న అని ఆయన కొనియాడారు. రాబోయే వేసవిలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించేలా కృషి చేస్తానన్నారు. దీవిలో అవసరమైన పనులను చేపడుతామని అందరికీ అందుబాటులో ఉంటూ అందరి అవసరాలను తెలుసుకుంటూ మీ అందరిని కలుపుకుని వెళతానని హామీ ఇచ్చారు. జగనన్నను మరలా ముఖ్యమంత్రిని చేసే విధంగా మనమందరం పనిచేయాలని కోరారు. ఎక్కడ ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని అందరికీ అందుబాటులో ఉంటూ మీ అందరి మన్ననలు పొందుకుంటానని తెలిపారు. చిన్న గొల్లపాలెం గ్రామస్తులు తమ గ్రామానికి నర్సాపురం బస్సు వచ్చి వెళ్లే విధంగా కృషి చేయాలని కోరారు. దీంతో అక్కడే ఉన్న ఆర్టీసీ జోనల్ చైర్మన్ పిన్నింటి మహేష్ రెండు రోజుల్లో మీ గ్రామానికి బస్సు వేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. మండలంలోని పలువురు నాయకులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి పెడన శాసనసభ్యునిగా రామన్న ను, ముఖ్యమంత్రిగా జగనన్నను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇచ్చిన మాట కచ్చితంగా చేసే గొప్ప మనసున్న నాయకుడు పేదల పక్షపాతి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని రాము కొనియాడారు. తొలుత మండలంలోని కృత్తివెన్ను వేంచేసిన శ్రీ దుర్గా పార్వతీ సమేత నాగేశ్వర స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్న గొల్లపాలెంలోనే అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.





ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్, జడ్పిటిసి మైల రత్నకుమారి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లాటి గంగాధర్, తహసిల్దార్ రామకోటేశ్వరరావు, ఎంపీడీవో పిచ్చి బాబు, వైసీపీ మండల పార్టీ కన్వీనర్ వైదాని వెంకటరాజు, పడతడిక సర్పంచ్ మందపాటి ప్రదీప్, స్కిల్ డెవలప్మెంట్ డైరెక్టర్ జెల్ల భూపతి, ఎస్సీ సెల్ కన్వీనర్ పాలపర్తి జాన్ రత్నం, సచివాలయాల కన్వీనర్ కొక్కలిగడ్డ బాపూజీ, దేవస్థాన చైర్మన్ పట్టపు నాగేశ్వరరావు, వెలుగు అధికారులు, ఏసీఏ కనకారావు, ఏపీఎం దశరథ రామ్, వైసిపి నాయకులు జన్యావుల ఝాన్సీ, ఈదా జాన్ కిషోర్, సూరిబాబు, నాగబాబు, కొప్పాడి సురేష్, వెలుగు సీసీలు, బుక్ కీపర్లు, డ్వాక్రా మహిళలు వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిత్తడి నేలల పరిరక్షణ అందరి బాధ్యత



**కృత్తివెన్ను, జనవరి 24, మేజర్ న్యూస్ :** తీర ప్రాంతానికి రక్షణ కవచంగా ఉపయోగపడే చిత్తడి నేలల పరిరక్షణ బాధ్యతను ప్రతి ఒక్కరు స్వీకరించాలని జిల్లా నేషనల్ గ్రీన్ కోర్ కోఆర్డినేటర్ ఉపాధ్యాయుడు సురేష్ బుధవారం ఇంతేరు పరిధిలోని చెట్టెడు నెలల పరిరక్షణపై విద్యార్థులకు, గ్రామస్తులకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. నేషనల్ గ్రీన్ కోర్ సంస్థ ఆధ్వర్యంలో తీర ప్రాంత గ్రామాలైన ఇంతేరు, చిన పాంద్రక, పార్వతీపురం గ్రామాలలో ఈ అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ తీర ప్రాంతంలో ఉండే చిత్తడి నేలలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సంవత్సరం పొడుగునా తడి పొడి కలయికతో ఉండే ఈ నేలలలో మడ అడవులు పెరుగుతాయని ఈ మడ అడవుల్లో సముద్రపు మత్స్య సంపద ఉత్పత్తి చెందుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా తీర ప్రాంత భూములు సముద్రపు ఆటు–పోటు కోతలకు గురికాకుండా ఉంటాయని వివరించారు. పర్యావరణం పై తీవ్ర ప్రభావం చూపే ఈ చిత్తడి నేలల పరిరక్షణ అవసరం ఎంతైనా ఉందని విద్యార్థులకు వివరించారు. జాతీయ స్థాయిలో చిత్తడి నేలపై అవగాహన ర్యాలీలు నిర్వహించాలని నేషనల్ గ్రీన్ కోర్ సంస్థ నిర్ణయించిందని తెలిపారు. రాష్ట్రంలో చిత్తడి నేలల ప్రాముఖ్యత గల ఆరు ప్రదేశాలలో ఈ అవగాహన ర్యాలీలు నిర్వహించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంతేరు, చినపాంద్రాక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## "ఆడుదాం ఆంధ్రా" క్రీడా పోటీలు ప్రారంభం



**నందిగామ, జనవరి 24, మేజర్ న్యూస్:** పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న నియోజకవర్గం ఆడుదాం ఆంధ్రా పోటీలను శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు బుధవారం ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని.. కొద్దిసేపు వాలీ బాల్ మ్యాచ్‌ను వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని చెప్పారు. గ్రామీణ స్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికి తీసి వారికి ఉజ్వల భవిష్యత్ అందించే లక్ష్యంతో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఉరుకుల పరుగుల జీవితంలో దేహదారుఢ్యం, శారీరక వ్యాయామం విలువను చాటి చెప్పడంతో పాటు.. ప్రతిభగల క్రీడాకారులను ఉన్నత వేదికలకు పరిచయం చేసేలా టోర్నీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే గ్రామస్థాయి, మండల స్థాయి పోటీలు పూర్తయి.. నియోజకవర్గస్థాయిలో పోటీలు జరుగుతున్నాయని.. అనంతరం జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో పోటీలు జరుగుతాయని.. విజేతలైన క్రీడాకారులకు ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఏఈ, వైస్ చైర్మన్, పలు పాఠశాలల పీఈటీలు, పీడీలు తదితరులు పాల్గొన్నారు.

### ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రతి వ్యక్తి ఫిట్‌గా చురుకుగా ఉండటంలో..

# క్రీడలు ప్రాముఖ్యత వహిస్తాయి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించటంలో, ప్రతి వ్యక్తి ఫిట్‌గా, చురుకుగా ఉండటంలో క్రీడల ప్రాముఖ్యతను అందరం తెలుసుకోవాలని మచిలీపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఆయన స్థానిక నోబుల్ కళాశాలలో జరిగిన ఆడుదాం ఆంధ్ర సచివాలయ స్థాయి, మండల స్థాయిలో 9 రోజులపాటు వివిధ జట్ల మధ్య ఆతల పోటీలు ముగించుకొని ప్రస్తుతం నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల ప్రారంభించే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మచిలీపట్టణం నియోజకవర్గంలో 385 జట్లు వివిధ పోటీలలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకోవడం విశేషఎం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా నోబుల్ కళాశాలలో వాలీబాల్, బాల బాట్మింటన్ బాలభవన్ లో జరగనుండగా ఈ నెల 29వ తేదీన క్రికెట్ పోటీలు నేషనల్ కళాశాలలో జరగనున్నాయి. ఈ సందర్భంగా మచిలీపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన క్రీడా మహోత్సవమే 'ఆడుదాం ఆంధ్రా కార్యక్రమమని వివరించారు. రాష్ట్రంలో మనుపెన్నడు జరగని క్రీడా సంబురాలను గ్రామ వార్డు సచివాలయాలనుంచి రాష్ట్ర స్థాయి క్రీడా వేదిక వరకు, యువతను క్రీడా రంగంలో సమున్నతంగా ప్రోత్సహిస్తూ మరింత మెరుగైన క్రీడా ప్రమాణాలను అందించేందుకు ఉద్దేశించిన ఆడుదాం ఆంధ్రను విజయవంతం చేస్తున్న అందరికి ముందుగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని పలువురి హర్ష ద్వానాల మధ్య తెలిపారు. అనంతరం మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ, చదువులు అనేవి మన మెదళ్ళకు సంబంధించినవి అయితే, ఆటలు అనేవి శారీరక దారుఢ్యానికి మానసిక వికాసానికి చెందినవని అన్నారు. ఆడుదాం ఆంధ్ర క్రీడా కార్యక్రమంలో పాల్గొని మన ప్రాతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. తర్వాత నోబుల్ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ ఎర్నెస్ట్ ప్రసంగిస్తూ, ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని రూపొందించి యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందింపచేసిన ముఖ్యమంత్రికి తొలుత కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు పేర్కొన్నారు. లేటెంట్ టాలెంట్స్ గల ఆటగాళ్లను స్కూల్లో, కళాశాలలలో, యూనివర్సిటీలలో ఆడినవారిని మాత్రమే చాలా సందర్భాలలో పలు క్రీడలలో ఎంపిక చేస్తారని, కానీ, విద్యాసంస్థలతో సంబంధం లేకుండా రోజూవారీ పనులు చేసుకొనే సామాన్యులైన నిరక్ష్యారాసులైన యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను అన్వేషించి వారిని వెలుగులోనికి తీసుకురావాలనే తపన కల్గిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆలోచనసరళి ఎంతో గొప్పదని ప్రిన్సిపాల్ ప్రశంసించారు. సభాకార్యక్రమం ముగియగానే, వాలీబాల్ పోటీలను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. తాళ్లపాలెం, టెంపుల్ కాలనీ రైలుపేట జట్ల మధ్య వాలీబాల్ పోటీలు మొదలయ్యాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతీ, డీఎల్‌డీఓ పద్మ, 13వ డివిజన్ కార్పొరేటర్ గాజుల శ్రీదేవి భగవాన్, వ్యాయమ ఉపాధ్యాయులు రమేష్, చిన్నం బాబురావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.





# పిల్లంగొళ్ల పాలెంలో పర్యటించిన బండిరామకృష్ణ

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ ఇంచార్జ్ బండిరామకృష్ణ బొర్రపోతుపాలెం పంచాయతీ "పిల్లంగొళ్ల పాలెం"గ్రామ పర్యటన గ్రామ టిడిపి శ్రేణులతో కలిసి నిర్వహించారు. బందరు మండలం పిల్లంగొళ్లపాలెం గ్రామంలో జనసేన టిడిపి ఉమ్మడి కార్యచరణ తదితర అంశాలను సమావేశంలో చర్చించారు. జరగబోయే ఎన్నికల్లో జనసేన టిడిపి శ్రేణులు ఐకమత్యంగా ఉండి జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్ధిని గెలిపించి గ్రామాభివృద్ధికి బాటలు వేసుకోవాలని జనసేన పార్టీ మచిలీపట్నం ఇన్చార్జి బండి రామకృష్ణ గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలు గ్రామంలోని సమస్యలను రామకృష్ణ దృష్టికి తీసుకువస్తూ అభివృద్ధి, తాగునీటి సమస్య, రోడ్లపరిస్థితి, స్మశాన వాటికల అభివృద్ధిలేమి, పాడిపరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వ సహకారలేమి తదితర సమస్యలను ప్రస్తావించారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించే కొళాయిలను ఏర్పాటు చేయాలని మహిళలు రామకృష్ణను కోరారు. గ్రామంలోని పలు పేద కుటుంబాలు బండి రామకృష్ణను ఆశ్రయించి తమ బాధలను వివరించి ఆదుకోవాలని కోరారు. స్పందించిన బండిరామకృష్ణ వరుస క్రమంలో ప్రతి ఒక్కరికి నా వంతు సహకారం అందిస్తానని అమ్మిరెడ్డి శేషరత్నంకు హోటల్ నిర్వహణతో ఉపాధి పొందాలని రూ.15000లు ఆర్థిక సాయం జనసైనికుల సహకారంతో అందించారు. గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న రామాలయానికి వందకట్ల సిమెంట్ ను విరాళంగా ప్రకటించారు. జనసేన టిడిపికూటమికి "పిల్లంగొళ్లపాలెం" గ్రామం మద్దతుగా నిలుస్తుందని రానున్న ఎన్నికల్లో ఈ గ్రామం నుండి అత్యధిక మెజార్టీ ఇస్తామని గ్రామ ప్రజలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపినాయకులు యూనిట్ ఇంచార్జి కేపీ రామస్వామి మట్టా సూరిబాబు,గడ్డంరాజు,కొక్కు లక్ష్మణ సునీల్,మట్టా చింతయ్య,గట్టెనారాయణ, మట్టా వంశీ,చండిక దినేష్ మట్టా రాజేష్,మంగదొడ్డి చిన్న కుమార స్వామి, మచిలీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ డివిజన్ ఇన్చార్జిలు మండల నాయకులు పాల్గొన్నారు.




## రైతు కుటుంబానికి రూ.10వేల సాయం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండలం మంగళాపురం సొసైటీలో సభ్యత్వం కలిగిన రైతు పూతబోయినస్వాములు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబానికి సొసైటీ తరపున బుధవారం రూ.10వేలు సహాయం అందచేశారు. సొసైటీ చైర్పర్సన్ పేరం నాగిరెడ్డి, ఇన్చార్జి సీఈవో కుందుర్తి కమలాకరరావులు బాధిత కుటుంబానికి నగదును అందించారు.

## రహదారి నిర్మాణపు పనులు ప్రారంభం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో పలు రహదారుల నిర్మాణపు పనులను సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి బుధవారం ప్రారంభించారు. పంచాయతీ సాధారణ నిధులు రూ.23లక్షలతో నారాయణరావునగర్ కాలనీలో ఏడు జీఎస్బీ రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఈవో పివి. మాధవేంద్రరరావు, వార్డు సభ్యులు మరీదు భవానీ, బళ్ల లలితకుమారిప్రముకులు కోట సత్యనారాయణ, సోమిశెట్టి రాఘవ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులకు క్యాష్ ప్రైజెస్



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** జాతీయస్థాయిలో జరిగిన నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్-2023 మొదటి లెవెల్ పరీక్షకు 79 మంది విద్యార్థులు హాజరవగా వారిలో 55 మంది విద్యార్థులు రెండవ లెవెల్ కు అర్హత సాధించారు. రెండవ లెవెల్ ఎగ్జామినేషన్ కి అటెండ్ అయిన 55 మంది విద్యార్థులలో నలుగురికి క్యాష్ ప్రైజ్, 14 మందికి గోల్డ్ మెడల్స్ 12 మందికి మెరిట్ సర్టిఫికెట్స్ మొత్తం 30 మంది ఈ ఘనత సాధించారు. ఏజీఎం మద్దినేని మురళీకృష్ణ ఆధ్వర్యంలో సి -బ్యాచ్ స్టార్ట్ చేసిన మొదటి సంవత్సరంలోనే ఈ ఘనతను సాధించటం ఎంతో గర్వించదగ్గ విషయమని, టెక్నో, సీ బ్యాచ్ కరిక్యులం యొక్క ఉపయోగాన్ని విద్యార్థులకు రీజనల్ ఇంఛార్జ్ జే రాజేష్ బాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ విజయానికి కారణమైన విధ్యార్థులకు, టీచింగ్ స్టాఫ్ కి విద్యార్థులకు సపోర్టు చేస్తున్న తల్లిదండ్రులకు ప్రిన్సిపల్ డి.సురేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎకడిమిక్ కో-ఆర్డినేటర్ అశోక్ కుమార్, డీన్ శివకుమార్, సీ బ్యాచ్ ఇంఛార్జి వేములపల్లి రమ్య,, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ బయట చిన్నారులతో కార్యకర్త



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** 44 రోజుల తరువాత విధులకు హాజరైన అంగన్‌వాడీ కార్యకర్తలకు చిన్నారులతో ఆరుబయటే గడపాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 42 రోజుల పాటు నిరసన దీక్షలో కొనసాగించగా సోమవారం సమస్యలను ప్రభుత్వం ఒక కొలిక్కి తీసుకురాగా బుధవారం నుండి అంగన్‌వాడీ ఆయాలు, కార్యకర్తలు విధులకు హాజరు కాగా చిన్నారులతో అంగన్‌వాడీ కేంద్రాల బయటే వేచిఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అంగన్‌వాడీలు నిరసన తెలుపుతున్న కాలంలో రెవెన్యూ, సచివాలయ సిబ్బందికి అధికారాలు అప్పగించడంతో 11 గంటలు అయిన వారు వచ్చి అంగన్‌వాడీ కార్యకర్తలకు అంగన్‌వాడీ కేంద్రాల తాళాలను అప్పగించకపోవడంతో ఈ పరిస్థితులు ఏర్పడ్డాయి. చిన్నారులు ఈ సంఘటనతో ఆకలికి అలమటించిపోయారు.

# జగన్ ఆసరా పేరుతో డ్వాక్రా మహిళలకు టోకరా



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జగన్ ఆసరా పేరుతో డ్వాక్రా మహిళలకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి టోకరా వేశారని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ అన్నారు. బుధవారం ఆయన తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జగన్ నోరు తెరిస్తే అక్క, చెల్లమ్మలు అంటూ కళ్ళబొల్లి కబుర్లు చెబుతూ ఆచరణలో మహిళలను నిలువునా మోసం చేశారన్నారు. అంగ న్వాడీలు జీతాలు పెంచమని కోరితే వారిపై కక్ష్య కట్టి ఉక్కుపాదం మోపడం సిగ్గుమాలిన చర్య కాదా అన్నారు. తానేదో పొదుపు సంఘాలను ఉద్ధరిస్తు న్నట్లు మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించడమే కాక మరేంటి అన్నారు. రాష్ట్రంలో కోటి 14 లక్షల మంది ద్వాక్రా మహిళలు ఉంటే 79 లక్షల మం దికే ఆసరా ఇస్తున్నారని 75 మందికి టోకరా వేస్తూ జగన్‌మోహన్‌రెడ్డి మోసగిస్తున్నారని చంద్రబాబు హయాంలో పొదుపు మహిళలకు సున్నావడ్డీ 5 లక్షల వరకు వర్తింపుచేశారని గుర్తుచేశారు. వృద్ధాప్యంలో ఆదుకుంటాయని అభయాస్తం క్రింద డ్వాక్రా మహిళలు దాచుకున్న 2.118 కోట్ల నిధులు దారి మళ్ళించడమే జగన్ చేసిన మహిళా సంక్షేమం అన్నారు. ఎస్.సి., ఎస్.టి మహిళలకు చంద్రబాబు 800 కోట్లు ఇస్తే జగన్ పాలనలో ఆ పథకాన్ని రద్దు చేసినట్లు గుర్తుచేశారు. మహిళలను ఆదుకున్నది తెలుగుదేశం పార్టీనేనని వెంకట్రామ్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థలలో కళాశాలల్లో ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు తెలుగుదేశం ప్రభుత్వమే అమలు చేసిందని, దేశంలోని తొలిసారిగా దళిత మహిళకు స్పీకర్ పదవి ఇచ్చామన్నారు. మహిళా కండెక్టర్ల నియామకం టిడిపి హాయాంలోనే జరిగిందన్నారు. మహిళలకు 11 రకాల ఉచిత వైద్య పరీక్షలు, రక్ష పథకం క్రింద బాలికలకు ఉచిత శానిటరీ, సామూ హిక శ్రీమంతాలు, పెళ్ళికానుక పథకం, తల్లికి వందనం, కిషోర్ బాలిక సంరక్షణ పథకం, ముస్లిం మహిళలకు పలు పథకాలను విజయవంతంగా అమలు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ఇంటి సమీపంలో యువతిపై హత్యాచారం జరిగిందని, విశాఖలో యువతిపై గ్యాంగ్ రేప్ చేసినా వారిపై ఇంత వరకు చర్యలు లేవన్నారు. యువతిపై హత్యాచారం చేసి రాజమండ్రిలో దిశా పోలీస్ స్టేషన్‌లో పడేస్తే ఇంత వరకు బాధ్యులను పట్టుకోలేదన్నారు. 5 సంవత్సరాల కేంద్ర నివేదికల ప్రకారం 2 లక్షలకు పైగా నేరాలు జరిగాయని, ఏ కేసులోనూ చర్యలు సరిగా లేవని ఇదేనా మహిళా ఉద్ధరణ, మహిళలను ఉద్ధరించడం అని రాజా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ, నాగాయలంక మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, మెండు లక్ష్మణరావు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరావు, గుత్తికొండ ప్రసాద్, ఘంటశాల రాజామోహన్‌రావు, పరిశె చలపతితో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా క్రీడలు





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** యువతను ఉత్సాహ పరిచేందుకు రాష్ట్రముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గత నెలలో రాష్ట్ర వ్యాప్తంగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాలకు స్వీకారం చుట్టారు. అందులో భాగంగా గ్రామ, మండల స్థాయిలో పోటీలు నిర్వహించగా 2 వ విడత నియోజకవర్గ స్థాయిలో క్రీడా పోటీలను బుధవారం ప్రభుత్వ డిగ్రి, జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల క్రీడా మైదానంలో శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు సమక్షంలో ఆర్.డి.ఓ వాణి క్రీడలను ప్రారంభించారు. మొదటి రోజు కబాడ్డీ, కో కో, వాలీబాల్, బ్యాట్‌మెంటెన్, క్రికెట్ పోటీలు జరుగగా క్రికెట్ పోటీలను శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు బ్యాటింగ్ చేసి క్రికెట్ ప్రారంభించారు. నియోజకవర్గ స్థాయిలో ఆడుదాం ఆంధ్రా క్రీడలు రెండు రోజుల పాటు జరిగి 27వ తేది శనివారం గేమ్స్ ఫైనల్ జరుగుతాయని వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.ఎ సింహాద్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల్లో నైపుణ్యం ఉన్న యువతను ప్రోత్సహించి జాతీయ స్థాయిలోనికి తీసుకువెళ్ళేందుకు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఆటల ద్వారా శారీరక, మానసిక అభివృద్ధిని పెంచుకోవచ్చని, క్రమశిక్షణ అలవడుతుందని నియోజకవర్గ స్థాయిలోని 6 మండలాలకు 30 వ తేది వరకు ఈ పోటీలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొరుముచ్చు ఉమా, ఎం.పి.పి తుంగల సుమతీ, జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీనారాయణ, పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాషా, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి గాజుల జయగోపాల్, తహశీల్దార్ ఎల్ శివరామకృష్ణ, ఎం.పి.డి.ఓ ఎం మరియాదేవి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు గోపాల్‌లతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# విజయవాడ అందాలకు మరో మణిహారం



### అభివృద్ధి దిశలో కండ్రిక ఇన్నర్ రింగ్ రోడ్ జంక్షన్

### కమిషనర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ అందాలతో విరజమవుతున్న శుభవేళ మరింత అందాన్ని పెంచే ప్రాజెక్టుకు శ్రీకారం చేయబోతున్నారు విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్. కండ్రిక ఇన్నర్ రింగ్ రోడ్ జంక్షన్ అభివృద్ధి పనులకు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా కండ్రిక ఇన్నర్ రోడ్ జంక్షన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కండ్రిక ఇన్నర్ రింగ్ రోడ్ జంక్షన్ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడానికి రోడ్లు మరియు భవనాల శాఖ, విజయవాడ నగరపాలక సంస్థ సంయుక్తంగా చర్యలు చేపట్టాలన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ సిబ్బందిని అక్కడున్న భౌగోళిక స్థితిగతులను బట్టి ఒక ప్రణాళిక సిద్ధం చేయమన్నారు. త్వరితగతిన ఆ ప్రణాళికను పూర్తి చేసి ఒక నివేదికను సమర్పించి జంక్షన్ అభివృద్ధిని వెంటనే మొదలుపెట్టాలి అన్నారు. ఈ పర్యటనలో కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో పాటు నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, ఎసిపి మోహన్ బాబు, రోడ్లు, భవనాల శాఖ డిఈ శశి భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశభక్తి పాటల పోటీలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఆ నెల 26 వ తేది శుక్రవారం 75 వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గాంధీక్షేత్రంలో దివిసీమ లలితా కళా సమితి, గ్రామీణ యువజన వికాస సమితి సంయుక్త ఆధ్వర్యంలో దేశభక్తి పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో 21 సంవత్సరాల వయస్సు లోపు యువతి యువకులు మాత్రమే పాల్గోనాలని, ముఖ్య అతిధిగా మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పాల్గొని విజేతలకు ప్రోత్సాహ బహుమతులు అందిస్తారన్నారు. 26 వ తేది ఉదయం 10 గంటల నుండి పోటీలు జరుగుతాయని, ఆశక్తి గల వారు 9949417719 నెంబర్‌కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

## పశ్చిమ నియోజకవర్గ పాదయాత్రలో బీజేపీ నేతలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ వల్లూరి జయప్రకాష్ నారాయణ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పశ్చిమ నియోజకవర్గ పాదయాత్ర లో బుధవారం రాష్ట్ర అధికార ప్రతినిధి సాధినేని యామిని శర్మ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతం వెంకట గజేంద్రరావు, తులసి సీడ్స్ అధినేత యోగేష్ చంద్ర ముఖ్య అతిథులుగా పాల్గొని సంఘీభావం తెలిపారు. మచిలీపట్నం నుండి జిల్లా ఉపాధ్యక్షులు తోట రంగనాథరావు మండల అధ్యక్షులు వేములపల్లి వెంకటరమణ జిల్లా నాయకులు చలమలశెట్టి రామకృష్ణ పాదయాత్రలో పాల్గొన్నారు.

## ఎటువంటి లోపం లేకుండా చూసుకోండి




**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రజలకు తాగునీటిలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, నీటిని శుద్ధి చేసే ఫిల్ట్రేషన్ బెడ్స్ ను తరచుగా శుభ్రపరచి, శుద్ధమైన నీటిని ప్రజలకు అందించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. నగరపాలక సంస్థ కమిషనర్ దినకర్ పుండ్కర్ బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా 38 వ డివిజన్ లోని కె.ఎల్.రావు హెడ్ వాటర్ వర్క్సులో జరుగుతున్న నీటి శుద్ధతను పరిశీలిం చారు. కృష్ణానది నుండి వచ్చే నీళ్లలో ఆల్గే ఎక్కువగా ఉండటం వలన, నీటిని శుభ్రపరిచే ఫిల్టర్ బెడ్స్‌ని తరచుగా శుభ్రపరచి మరింత శుద్ధి చేయవలసిందిగా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఫిల్టరేషన్ బెడ్స్ ను శుభ్రపరిచే క్రమంలో అవసరమైతే లేబర్ని పెంచాలని ఆదేశాలు ఇచ్చారు. నగర పౌరులకు తాగునీరు అందించే క్రమంలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో పాటు చీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర్ రావు, ఎస్ ఇ (ప్రాజెక్ట్స్) రామ్మోహన రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## కార్టూనిస్ట్ హరి కృష్ణకు జాతీయ స్థాయి కార్టూన్ పోటీలో ప్రత్యేక బహుమతి






**విజయవాడ, మేజర్ న్యూస్ :** అయోధ్యలో ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం జరగనున్న సందర్భంగా కార్టూన్ వాచ్ మాస పత్రిక నిర్వహించిన జాతీయ స్థాయి కార్టూన్ల పోటీలో కృష్ణ జిల్లా, ఉయ్యూరు మండలం, కలవపాముల గ్రామానికి చెందిన ప్రముఖ కార్టూనిస్ట్ హరి కృష్ణ. నాగేశ్వరం వేసిన కార్టూన్ ప్రత్యేక బహుమతిని గెలుపొందింది. ఈ సందర్భంగా కార్టూనిస్ట్ హరి కృష్ణ, కార్టూన్ వాచ్ పత్రిక ఎడిటర్ త్రయంబక్ శర్మ గారికి, న్యాయ నిర్ణేతలకు ధన్యవాదాలు తెలిపారు. తన కార్టూన్లలో అత్యధిక జనాదరణ పొందిన వాటితో కార్టూన్ల పుస్తకం త్వరలో ప్రచురించబోతున్నా అని హరి కృష్ణ తెలిపారు. నిస్టాగ్మస్, మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించే కార్టూన్లు రెగ్యులర్గా గీసే ఆలోచనలో కూడా ఉన్నా అని,. ప్రస్తుతం వివిధ కంపెనీలకు వారి ప్రొడక్ట్స్ ని ప్రమోట్ చేసే కార్టూన్లు గీస్తున్నా అని, కార్టూన్ కళపై ఆసక్తి గల వారికి ఆన్లైన్లో గూగుల్ మీట్ ద్వారా టిప్స్ చెప్తున్నా అని తెలిపారు.